Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : Flat No. 208, Ramya Residency
Ambedkar Nagar, Arilova, Visakhapatnam-530 040
Andhra Pradesh, India.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 18 & 19 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 మే 1-31 | పేజీలు : 16 | ₹ : 10/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.

★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

యున్నాడని యెరుగుదుము.

దేవుడున్నాడన్నది ఆస్తికుల నమ్మకం. దేవుళ్లపై ఎవరి నమ్మకాలు వారివి. ఈ విషయంలో ఎవరి అంకెలు, సంఖ్యలు వారికున్నవి. ఏదేమైనా దేవుడున్నాడని నమ్మినవారి శాతమే అధికం. దేవుని నమ్మిన వారిలో అనేక అభిప్రాయ బేధాలున్నాయి. వాటన్నింటిలోనూ బయల్పడే ఏకైక నిజం దేవుడున్నాడని. అయితే ఆయన ఒక్కరా? లేక ఎంతమంది అన్న ప్రశ్నలకు ఠక్కున జవాబిచ్చువారు బహు అరుదు.

క్రైస్తవులకున్న ఆధిక్యమేంటి? అన్న ప్రశ్నకు ఒకే జవాబు బైబిలును కలిగి ఉండుట. అవును! బైబిలే దేవునిగూర్చి సంపూర్ణంగా విశదపరుస్తుందన్నది మనకున్న బలమైన నమ్మకం. బైబిలు నందుగల దేవుని మాటలను ఆసక్తి కలిగి వివేకముతో వెదకుతూ పరిశోధించువారికి అందు అనూహ్యమైన సంగతులు బయల్పడతాయి. అవి ఆశ్చర్యానికి లోనుగావిస్తాయి.

★ సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించి

★ ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము. ఆయన తీర్పులు శోధింపనెంతో

2లో

## జన్మదిన శుభాకాంక్షలు





గౌ॥ డి.కె. అరుణ గారు
రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు




గౌ॥సబితా ఇంద్రారెడ్డి గారు
రాష్ట్ర తొలి మహిళా హోం శాఖామాత్యులు

-క్రైస్తవనాడు, మేనేజ్‌మెంట్ స్టాఫ్ మరియు రాష్ట్రవ్యాప్త విలేకరులు

## సమాజసేవలో సత్యసాయి



దైవ స్వరూపులారా! అని తన యొద్దకు వచ్చేవారిని సంభోదిస్తూ ఆధ్యాత్మిక ఉపన్యాసాలిస్తూ సమాజానికి మేలు కలిగే విధంగా సేవలు అందించారు సత్యసాయి. 11లో



## ప్రపంచానికి ఊరట బిన్ లాడెన్ హతం!

11లో

మనం ఎక్కడున్నామో గుర్తుంచుకోండి? 2
ప్రేమను కనపర్చాలి!
తండ్రి.. తల్లి.. కుటుంబం 3
నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం 4
గందరగోళం సృష్టిస్తున్న పాస్టర్లు
తెలుసుకుందాం! 5
'క్రైస్తవనాడు' కనకరాజు 'రెవరెండ్' కాదు! 6
దేవునికో భాష? 7
విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజీ
మొదటి గ్రాడ్యుయేషన్ 8
యస్ఎమ్మెస్ ల వీరులు! 9
యేసును నమ్మండి – లోకాచారాలను కాదు
స్త్రీల రిట్రీట్ 10
'బొంకూరి' బొంకులు? 11
నీకూ తోడై ఉంటాడు.. అని నమ్మిస్తుంటారు.! 12
విశాఖలో ఆధ్యాత్మిక సువార్త సభలు 13
యవ్వనస్థులకో మేల్కొలుపు! 14లో
ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్ (ఎస్.ఎం.నాయుడు)తో 'క్రైస్తవనాడు' బ్రదర్ కనకరాజు భేటీ 14
అనేకులు ఎడ్చారు.!
రెవ.డా. స్టీఫెన్ పాల్ నడిచారు! 15

North | East | West | South

లోకోక్తి : తోటివారితో మంచిగా జీవించు, నీ మంచితానాన్ని తోటివారికి పంచు, అదే నిన్ను ఎల్లప్పుడూ కాపాడుతుంది.-టాల్‌స్టాయ్







పులివెందుల అసెంబ్లీ స్థానంలో తన భర్త వైయస్సార్ రికార్డునే బ్రేక్ చేసి మెజార్టీ సాధించారు విజయమ్మ. కడప లోక్‌సభ స్థానంలో వైయస్ జగన్‌దీ రికార్డు మెజార్టీనే. 11లో

## జన్మదిన శుభాకాంక్షలు




గౌ॥ మళ్ల విజయప్రసాద్ గారు
విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎం.ఎల్.ఎ.

## విలియమ్స్ విద్యాసంస్థలు సిల్వర్‌జూబ్లీ మహోత్సవములు



రెవ.డా. విలియమ్స్ & రెవ.స్టీఫెన్ ఆనంద్
కాకినాడ

క్రీ.శ. 10-05-2011నాటికి వివాహమై 28వ సంవత్సరంలో..
ప్రభువు నందు 13వ సంవత్సరంలోనూ ప్రవేశిస్తున్న 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై. కనకరాజు మంగమ్మ దంపతులకు శుభాకాంక్షలు



పాస్టర్ జి. డేవిడ్
'క్రైస్తవనాడు' మార్కెటింగ్ ఇన్‌చార్జ్ మెదక్, రంగారెడ్డి జిల్లాలు



నిత్యం దేవుని పరిచర్యలో ఆనందాన్ని అనుభవిస్తూ భావితరాలకు మార్గదర్శులుగా నిలుస్తున్న మా ప్రియులు 'క్రైస్తవనాడు' చీఫ్ ఎడిటర్ వై.కె.రాజు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు




మిత్రుడు, పాస్టర్ వీర్ల అప్పారావు (అబ్రహాము)
'క్రైస్తవనాడు' ఎ.పి. మార్కెటింగ్ ఇన్‌చార్జ్
&
- రాష్ట్రవ్యాప్త 'క్రైస్తవనాడు' స్టాఫ్


లోకోక్తి: మనిషి తనను తాను తెలుసుకుంటే భగవంతుడ్ని తెలుసుకున్నట్లే
- రామకృష్ణ పరమహంస

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

4లో



★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటి పేజీ తరువాయి...)

**అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు** అన్నది నిజమని బైబిలు చదివి గ్రహిస్తూ ధ్యానించు వారికి ఇట్టే అవగతమౌతుంది. అందువల్ల వారు దేవున్ని నిరంతరం ఎరుగుటలో సంతోషానందాలను అనుభవించగలరు. దైవత్వాన్ని ఎరుగుతూ తాదాత్మ్యం చెందగలరు. దేవుని ఎరుగుతున్న కొలదీ ఈ లోకంలో శాంతి సమాధానాలతో జీవించగలరు. ఈ లోకం వీడిన క్షణమే దైవ ప్రాసాదితమైన పరలోకాన్ని కైవసం చేసుకోగలరు. ఇది బైబిలు ద్వారా దేవుడు లోకానికి ఇచ్చిన భరోసా.

మరణాంతరం అనగా బైబిలు ప్రకారం నిద్రించిన తర్వాత పరదైసునకును తద్వారా పరలోకంలోనూ మన ఆత్మను చేర్చుకొనుట దైవ సంకల్పం. అది నెరవేర్చుకొనేందుకు అవసరమైన సకల సదుపాయాలు ఈ లోకంలో చేసిన దేవునికి మనమంటే ఎంతప్రేమో కదా. దాని వర్ణింపశక్యమా! ఆ దైవ ప్రేమను ఎవరూ సంపూర్ణంగా వర్ణించలేరు.. వివరించలేరు. ఇక చేతల్లో చూప్పటైతే అసాధ్యమే. 'తాను ప్రేమించిన వారికోసం తనకున్నవి పోగొట్టుకొనుటకు ఇష్టపడుటే ప్రేమని ప్రేమకో భాష్యం చెప్పొచ్చు'. ప్రేమను మాటల్లో ఎవరూ చెప్పజాలరు. చేతల్లో చూపేదే ప్రేమ. అట్టి ప్రేమను ఇప్పటికి సుమారు 2011 సంవత్సరాల క్రితం జన్మించిన యేసుక్రీస్తు కన్పరచినట్లు బైబిలు ఘంటాపథంగా చెబుతుంది. దాన్నే మనం అనేకులకు సంతోషానందాలతో తెలియజేస్తుంటాం. అలాగే ఆయన్ని నమ్మనివారు కూడా అనేకసార్లు తమ మాటల్లోను, చేతల్లోను యేసుక్రీస్తు చేసిన కార్యాలు, ఆయన చెప్పిన మాటలను తమ తమ చర్చల్లో చెప్పుట వింటుంటాం. ఇది మనకు పరిపాటే! అనేకసార్లు లోకంలో అనేకులచే పూజింపబడుతున్న మనుష్యుల్లో ఎందరో ఆయన చేసిన కార్యాలను ఉటంకిస్తుండుటా మనమెరిగిందే. అలా యేసుక్రీస్తును గూర్చి లోకమంతా ఏదో ఒక విధంగా లేక ఏదో ఓ కారణాన విశ్వవ్యాప్తంగా ప్రతిదినం తలస్తుంటారు.

బైబిలు 'దేవుని వాక్యమే' సత్యమంటుంది. సత్యమంటే 'నిజం' కాదన్నది బైబిలు చెప్పిన భాష్యం. దేవుడు లోకంలో గల అందరికి తండ్రన్నదీ బైబిలు మాటే. దేవుడు 'సత్యవంతుడని' బైబిలు చెప్పుటను బట్టి క్రైస్తవులమైన మనం దేవుని 'సత్యవంతుడని' నమ్ముతున్నాం. మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని వాక్యమని బైబిలు స్పష్టీకరించింది. అనగా దేవుని వాక్యమే సత్యము, సత్యమే దేవుని వాక్యము. కాబట్టి వాక్యమైన యేసుక్రీస్తు సత్యవంతుడైన దేవుని సుతుడని మనకు తెలుసు.సత్యవంతుడైన దేవున్ని ఈ ప్రపంచానికి సులువుగా తెలిపేందుకే ఆయన సుతుడైన యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని ఈ వివరణ మొదట్లోనే ఉంది. మనం చదివిన ఆ వాక్యంలో ఉన్న దాన్నే అనేకులకు ప్రకటిస్తున్నాం. తన తండ్రియైన దేవున్ని ఈ లోకాన అప్పటి తరం వారికి తన శరీరంలో కన్పరచారన్నది బైబిలు సాక్ష్యం. మానవ శరీరమే దేవునికి ఆలయమన్న నిజాన్ని నాడున్న వారికి నిర్ద్వంధంగా ప్రకటించిన యేసుక్రీస్తు 'సత్యదేవుడు'. మరోసారి గుర్తుచేస్తున్నా.. సత్యమైన వాక్యము ఆయనేనని. మనుష్యులకు అసాధ్యమనిపించే రీతిన జీవనం సాగించి, లోకపాపాల కొరకు మరణించి, మరణాన్ని జయించి తిరిగిలేచిన యేసే 'సత్యదేవుడు'.

**★ మరణమును చూడక బ్రతుకు నరుడెవడు?**

చూచారా! దేవుని మాట ఎంత కచ్చితంగా ఉందో. మనుష్యులు ఏదైనా సాధించగలరేమో గాని మరణాన్ని జయించుట అసాధ్యం. అట్టి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను నాడున్న అనేకులకు కన్పరచిన యేసు 'సత్యదేవుడు'.. 'నిత్య దేవుడు'.

**★ ఘనత వహించిన వాడైనను మనుష్యుడు నిలువజాలడు.**

దేవుని మరో మాట చదివారుగా... ఈ లోకంలో ఎవరెంత గొప్పగా లేక మరే విధంగానైనా ఘనత కలిగి జీవించిన వారైనా మరణించక తప్పదు. మరణాంతరం సమాధికో, కాల్చుటకో అప్పగించబడాల్సిందే. మరణం తరువాత మరో లోకముందని, అందు మనందరికి తండ్రియైన దేవుడు ఉన్నారని, ఆయన 'నరులారా తిరిగి రండని' మనల్ని పిలుస్తున్నారని తెలిపే సత్యాన్ని బైబిల్లో సంపూర్ణం చదివి గ్రహించి ధ్యానించుట అందరికి అవసరం. అదే దేవుని చెంతకు మనల్ని చేర్చే మార్గము.

**(క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికగా తొలినాళ్లనుంచి ప్రభువైన యేసుని అనేక నామములతో మహిమపరుస్తున్నాం. తద్వారా అనేకులకు సువార్తప్రకటిస్తున్నాం. లోపల పేజీల్లో బైబిలు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయుట మరువకండి. -ఎడిటర్)**

# మనం ఎక్కడున్నామో గుర్తుంచుకోండి?



వి.పద్మావతి
నక్కపల్లి

ప్రియ క్రైస్తవ సోదరులకు దేవుని పేరిట వందనములు. ఎలాగున్నారు? ఆరోగ్యపరంగా క్షేమసమాచారములు అందరూ అడిగేవే. మానవులంకదా! ఆ మాత్రం చిన్నపాటి రుగ్మతలు వంటివి మామూలే. కానీ విశ్వాస పక్షాన మనమేలాగున్నామో ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ ముందుకుపోతే ఆ తీర్పులో మనము ధైర్యముగా ఉండగలము.

ఈనాడు (మనము) మనలో చాలామంది అవసరాన్ని బట్టి, ఆయా సమయాలను , సందర్భాలను బట్టి, కొన్నికొన్ని కార్యకలాపాలాలో నిమగ్నమై పోతుంటారు. విశ్వాస పక్షాన చూస్తే అలా మాట్లాడవచ్చా? అలా స్పందించవచ్చా? అలా ప్రవర్తించ వచ్చా? అలా పాల్గొనవచ్చా? అనే ప్రశ్నలు వేసుకునే తీరిక ఉండదనుట అతిశయోక్తికాదు. తీరా ఆ సందర్భంలో నుంచి బయటకు వచ్చాక ఒక క్రైస్తవుడుగా అలా మాట్లాడి ఉండకపోతే బాగుండును అని అన్పించుట సహజం. కొన్ని సార్లైతే "అదేంటి మీరు క్రైస్తవులు కదా! మీరు ఇక్కడున్నారేంటి? అనే ప్రశ్నలు ఎదుట వారినుంచి కూడా మనకు వస్తాయి.

నేను ఏం చెప్పబోతున్నానో మీకు ఇంకా అర్థమయి ఉండకపోవచ్చు. కానీ నిదానించి ఆలోచించండి. క్రైస్తవులు లోకానికి ఉప్పయి ఉన్నారు. అలాని మత్తయి 5:13లో దేవుడు మనగురించి చెబుతున్నారు. అలాంటి మనము మన స్నేహితులను మెప్పించటానికో, బంధువులను సంతోషపెట్టటానికో, తాత్కాలికంగా సమస్యలనుండి బయట పడటానికో, చేయరాని పనులు, పాల్గొనరాని కార్యాలు, ఆడరాని మాటలు ఆడితే దేవునికి, దేవుని నామానికి అవమానం.

అన్యులకు తెలుసు క్రైస్తవుల యొక్క అవధులేమిటో. కొన్నిసార్లు వారే చెబుతారు. "క్రైస్తవులు అలా చేయరు" అని. అలాంటప్పుడు మన పద్ధతులను, జీవన విధానాన్ని మరింత పటిష్టంగా వారికి తెలియజేయాలే తప్ప, అన్యులతో మనం సమానంగా ఉండ కూడదు. వాక్య భయం, దేవుని భయం, తల్లిదండ్రుల భయం లేని అనేకమంది క్రైస్తవ యౌవనులు నన్నుఎవరు చూస్తారులే ఈ వయసుకు ఇది అవసరం అని త్రాగుడు, సినిమాలు, పేకాటలు అసభ్యకరమైన కార్యకలాపాలలో పాల్గొంటుంటారని వింటుంటాం. దేవుని వాక్యం ఏం చెబుతుందో ఒక సారి బిడ్డలే కాదు మనము గమనిద్దాము.

"చూడుము నాయరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను. నీ ప్రాకారములు నిత్యము నా యెదుట ఉన్నవి" యెషయా 49:16.

మొదటిగా మనం <u>ఆయన అరచేతిలో</u> ఉన్నాము. నీ అరచేతిలో ఉన్న ఏ వస్తువైనా నీవు అతిప్రియముగా చూసుకుంటావు. అరచేతిలో ఉన్న వస్తువు నీ కనులకు దగ్గరగా తీసుకుని దానిలోని గుణగణాలను ఇంకా నిశితంగా పరిశీలిస్తావు. ఎవరైనా దాన్ని నీ వద్దనుండి లాక్కునే పరిస్థితి వస్తే వెంటనే నీ చేతి వేళ్ళతో దాన్ని మూసేసి దాచేస్తావు. దేవుడుకూడా అంతే. మనల్ని తన కనులకు దగ్గరగా చేసుకుని ఏ ఆపదా రాకుండా కాపాడతాడు.అతిప్రియంగా చూస్తాడు.

మనకు ఏ ఆపదైనా రాబోతున్నప్పుడు తన చేతి వేళ్లతో మనలను మూస్తాడు. అప్పుడు మనం దేవుని గుప్పిలిలో ఉంటాము. దేవునికి నీపై నాపై అంతప్రేమ. మనల్ని తన భుజంపైన, ఒడిలోను చెక్కుకున్నాను అనలేదు కానీ తన అరచేతులలో చెక్కుకున్నాను అంటున్నాడు. అటువంటి నీవు నేను అన్యుల పూజలలో అల్లరితో కూడిన ఆటపాటల్లో, క్లబుల్లో, పాపపు స్థలల్లో ఉండవచ్చా? ఆలోచించు. మనమెక్కడున్నాము.

రెండవదిగా నీ ప్రాకారములు నా యెదుట ఉన్నవి అని దేవుడు అంటున్నాడు చూడండి. దేవుని దృష్టిలో మనమంతా పసిబిడ్డలతో సమానము. అప్పుడే నడక వచ్చిన పసిపిల్లలు తల్లి నేలపై వదిలి 1.తన నడకను పరిశీలిస్తుంది. 2. తను తినకూడనివి నోట్లో పెట్టుకుంటాడేమో గమనిస్తుంది 3. తనకు ఏమైనా గుద్దుకుంటాడో అని చూస్తుంది. 4. తన ఇటు అటు తూడి నడవలేక పడిపోతాడేమో అని కాపుకాస్తుంది.

దేవుడు కూడా అంతే నిన్ను ఇన్ని విధాలా కాపుకాయటానికి నీవు సంచరించే ప్రదేశం అందులో అనగా ప్రాకారములు తన ఎదుట ఉంచుకున్నాడు. అంటే నీవు ఎంత దూరం వెళ్ళినా, ఎంత చూటుకు వెళ్ళినా అదంతా నీవు సంచరించే ప్రదేశంలోనే వస్తుంది. కావున అదంతా దేవునికి తెలుసు. స్నేహితులను ఇబ్బంది పెట్టకుండా, బాధపెట్టకుండా, ఉండాలని, ఇదే వయసు చేయాలని, చూడాలని, చేయకూడని సంగతులు చేస్తుంటే దేవుడు చూడటం లేదనంటావా?

దేవుడు నిన్ను, నన్ను ఉంచిన స్థలాన్ని బట్టి నీవు, నేను చాలా జాగ్రత్తగా ఉండాలి. తన చేతి నీడలో నన్ను దాచి యున్నాడు యెషయా 49:2 అని యెషయా చెబుతున్నాడు.

"తల్లి ఒడిలో కూర్చుండినది మొదలు కొని నేను చంకపెట్టు కొనినవార లారా..... ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తు కొనువాడను నేనే..... యెషయా 46:3

ఎంతటి భరోసా! ఈ లోకంలో ఏ మానవుడు మనకు ఇవ్వలేని భరోసా దేవుడు ఇస్తున్నాడు మన్నలును తన అరచేతిలో చెక్కుకుని, నిత్యం కాపుకాస్తు ముసలితనం వచ్చేవరకూ ఎత్తుకుని కాపాడే దేవుని సన్నిధిలో మనం ఉన్నాయి. అనే విషయాన్ని మనం నిత్యం గుర్తుంచుకోవాలి. కీర్తన 139లో విపులంగా చెబుతున్నాడు. నీ చర్యలన్నిటినీ నేను చూస్తున్నాను. అంటున్నాడు. ఎందుకు దేవుని మనం ఏం చేసినా తెలుస్తుం దంటా దేవుని సన్నిధి. వెనుకను ముందును మనల్ని ఆవరించి యున్నది కావున మనం ప్రతీ విషయంలోనూ దేవునికి ఇష్టముగా ఉండాలి. ప్రసంగి 11:9 లో చెప్పినట్లుగా మనం చేసే ప్రతీ చర్యలును దేవుడు తీర్పులోనికి తెచ్చును. జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

మనమెక్కడ ఉన్నాము? మనమెటువంటి వారమో మరచిపోయి ప్రవర్తిస్తే తీర్పులోనికి వస్తాయి. మరచిఓకుండా ప్రతీ సందర్భంలోనూ దేవునికి ఇష్టులంగా ఉండాలి నీవు. నీ పరిస్థితి ఎలా ఉంటుందో యెషయా 62:3 గమనించు

"నీవు యెహోవాచేతిలో భూషణకిరీటము గాను నీ దేవుని చేతిలో రాజకీయ మకుటముగాను ఉందువు"

మనమెక్కడున్నామో చూసుకొంటూ సరిచేసుకొవాలి.

**<u>గమనిక</u>**

**(6x15 cm మధ్యపేజీల్లో) <u>క్రైస్తవనాడులో</u> ప్రకటించుటకు కనీస ధర వెయ్యి రూపాయలు మాత్రమే! అందుకు అనుకూలమైన వారు మాత్రమే సంప్రదించగలరు. అనవసర చర్చలు, కాల యాపన నియంత్రించుటకే ఈ విధంగా తెలియ జేస్తున్నాం. -ఎడిటర్**

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్
SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES

SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి: 5 సంచిక: 18 & 19 1-31 మే, 2011

# తండ్రి.. తల్లి.. కుటుంబం

**★ మీరును మీ దేవుడైన యెహోవా మిమ్ము నాశీర్వదించి మీకు కలుగజేసిన 'మీ కుటుంబములును' మీ దేవుడైన యెహోవా సన్నిధిని భోజనము చేసి 'మీ చేతిపనులన్నిటియందు' సంతోషింపవలెను.**


సమాజ సౌభ్రాతృత్వానికి తల్లితండ్రులే కీలకం. వారే ప్రథములు. ఏ కుటుంబంలో తలిదండ్రులు ఏకీభవిస్తూ తమ బిడ్డల ఆలనాపాలనా చూస్తారో ఆ కుటుంబాలు దైవాశీర్వాదానికి నోచుకుంటాయి. బిడ్డలపై తల్లికే ఎక్కువ ప్రేమని అనేకుల భావన. తండ్రి నిమిత్తమాత్రుడేనని కూడా కొందరు వాదిస్తుంటారు. పిల్లల పెంపకంలో తల్లిపాత్రే ఎన్నదగినదని, తండ్రిపాత్ర నిడివి బిడ్డల జీవితాల్లో తక్కువేనన్న అభిప్రాయం గలవారూ సమాజంలో ఎక్కువగానే కన్పడతాయి. ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా బిడ్డల భవిష్యత్తుకు బంగారుబాట వేయాలంటే తల్లిదండ్రులే ముఖ్యమన్నది నిర్ద్వందంగా చెప్పగలం. అలాగే బిడ్డలూ ఎదుగుతున్నకొలదీ తమ నడవడికను ఉపాధ్యాయుల శిక్షణవల్ల, సమాజంలో జరిగే మంచిచెడుల ఫలితాలవల్ల జరిగే పరిణామాలను బేరీజు వేసుకొంటూ తమ భావి జీవితాన్ని ఓ క్రమంలో సాగేట్లు చూచుకోవాలి. అట్టి కుటుంబాలే తర్వాతి తరాలకు మార్గదర్శకమౌతాయి. క్రైస్తవులైన వారికి ఈ విషయంలో బైబిల్లోగల దేవుని మాటలే స్ఫూర్తి..ఆదరణగా కన్పడతాయి. ఆచరించువారిని ఆ మాటలే క్రమంలో సుళువుగా నడిపిస్తాయి. సమాజంలో ఓ గౌరవస్థానంలో నిలబెడతాయి. ప్రతిదినం బైబిలు పఠనం ఎంత ప్రాముఖ్యమో.. దేవుని మాటల్లోగల సత్యము అర్థంగానప్పుడు ఎవర్నైనా అడిగి తెలుసుకోవడం అంతకంటే ముఖ్యం. ఈ సూత్రాన్ని అమలు పరచే ప్రతి క్రైస్తవకుటుంబంలో గల బిడ్డలూ సమాజంలో ఎందరికో ప్రోత్సాహకారకులుగా... మరెందరికో ఉపకారులుగా ఉండగలరు. బిడ్డలు అలా ఉండాలంటే ముందుగా తల్లిదండ్రులకు దేవుని మాటల్లో గల ఔచిత్యం తెలియాలి. ఆ మాటలే వారిని నడిపించాలి. అలా అలా కుటుంబాలకు కుటుంబాలే దైవాశీర్వాదాలకు పాత్రులవగలవు. తల్లిదండ్రులూ! దేవుని మాటలు మీకెంతవరకు అవగాహనౌతున్నాయి... వాటిని మీ పిల్లలకు ఎంత వరకు నేర్పుతున్నారు జాగ్రత్తగా చూచుకోండి. ఎందుకంటే కుటుంబాలను ఇచ్చేది సమకూర్చేది దేవుడేనన్నది బైబిలు మాట. కుటుంబం దేవునిలో... తద్వారా లోకంలో బాగుంటే దేవుని సంతోషపరచినట్లే. ఆ సంతోషమే మన కుటుంబానికి మరింత ఆశీర్వాదం.

**★ అయితే యెహోవా నీ పితరులను ప్రేమించి 'వారియందు ఆనందపడి' సమస్త జనములలో వారి సంతానమైన మిమ్మును నేటివలె ఏర్పరచుకొనెను.**

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

# ప్రేమను కనపర్చాలి!





- వై.ఎల్. రవిరాజు

మనిషి తన జీవితంలో అనేక విషయాల్లో ఎదుటివారి దగ్గర అనేకరకాలుగా తన హొదాను కనపర్చడానికి ఉవ్విల్లూరుతుంటాడు. తన జీవితంలోనే గాక తన పిల్లల జీవితాలు కూడా అలాగే ఉండాలని అందుకోసం అనేక రకాలుగా ప్రయాసపడుతుంటాడు. ఇది లోకంలో సర్వసాధారణం. కాని అనేకమంది క్రైస్తవులు కూడా అలానే ప్రవర్తించుట ఒకింత బాధాకరం. యేసుక్రీస్తు బ్రతికిన కాలంలో ప్రేమను కనపర్చారే గాని ఆస్తులను హొదాను కాదని గమనించాలి. ఒకవేళ లోకంలో ఆయన ఏదైనా కావాలని అనుకుంటే దక్కనిదే ఆయనకు ఉండదు. ఎందుకంటే భూమ్మీద సాతాను ఈ లోకరాజ్యాలను అప్పగిస్తానని చెప్పబడిన వాక్యం బైబిల్లోనే ఉంది. సాతాను ఇస్తానన్నది కూడా అందరికి కాదు సుమా ఒక్క యేసుక్రీస్తుకే. ఒకవేళ యేసుక్రీస్తు ఒప్పుకుంటే...? ఆలోచించండి! దాన్ని ఊహించుటకు కూడా మన ఆలోచన సరిపోదు కదా! కాని యేసుక్రీస్తు అలా చేయలేదు. మన కోసం ఆయన అన్నీ వదులుకొని 'తన అమూల్యమైన రక్తాన్ని' అందరికోసం అర్పించి మరణం నుంచి అందరిని జీవానికి దగ్గర చేసారు. ఇందునుబట్టి మనకు ప్రేమ అంటే ఎలా ఉంటుందో చూపించారు. "తమ కోసం ఆలోచించుకొనేవారి కంటే పరులను దేవునికి ఎలా దగ్గరచేయాలో ఆలోచించేవారే గొప్పవారన్నది నమ్మాలి." యేసుక్రీస్తు అలా ఆలోచించారు కాబట్టే నేడు ఆయన 'శకపురుషునిగా' లోకస్తులచే గుర్తించబడ్డారు. తద్వారా కూడా లోకంలోనే అందరికంటే ఉన్నతమైన గౌరవాన్ని పొందారు. 'శకపురుషుడన్న' గౌరవం ఒక్కరికే ఇవ్వగలరు. అట్టి గొప్ప గౌరవం మన ప్రభువైన యేసుక్రీస్తు వారికే దక్కింది. మరి క్రైస్తవులుగా మార్పుచెందిన వారి సంగతి ఏంటి..? జీవితాన్ని రాగద్వేషాలతో, కక్షలతో గడిపేడమేనా? లేక యేసుక్రీస్తు వలే తమ జీవితాల్లోనూ ప్రేమను ఎందరు కనపరుస్తున్నారు? ప్రేమను కన్పరచడం క్రైస్తవులుగా మారిన వారి చేతుల్లోనే ఉంది. 'క్రైస్తవునిగా పిలిపించుకోవడం కంటే క్రైస్తవునిగా జీవించడం ఎంతో గొప్పది'. ఇది కేవలం యేసుక్రీస్తును అనుసరించినప్పుడే సాధ్యం. మనం జీవించుట యేసుక్రీస్తులోనే గాని లోకంలో కాదని గమనించండి. లోకంలో అభివృద్ధి పొందుటకు వెంపర్లాడుటకంటే దేవునిలో జీవిస్తే లోకం కూడా మన పాదాలచెంత ఉంటుందని గుర్తించండి. అందుకే 'ప్రేమను కనపర్చండి'. ప్రేమయై జీవించండి.

**దైవోక్తి :** నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమించు -యేసుక్రీస్తు. **లోకోక్తి :** ప్రేమతో ఇతరుల హృదయాలను జయించండి. -స్వామి చంద్రశేఖర సరస్వతి

**సంచలనం!** ❑ మనుష్యులు జన్మత: పాపులా?! మనుష్యులు జన్మత: పాపులన్నది బైబిలు సమర్థిస్తుందా? అలా బోధించువారు దుర్బోధకులేనా?

❑ బైబిలు బయల్పరచింది ఒక్క దేవున్నా? ఇద్దరినా? ముగ్గురినా? లేక అనేకులనా?

❑ యేసుక్రీస్తు ఫొటో ఉండొచ్చా ఉండకూడదా? ❑ పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయమవుతాయా?

❑ లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి? ▶ సంఘాల్లో స్త్రీ మౌనంగా ఉండాల్సిందేనా? వాయిద్యాలు వాయించరాదా? క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?

చదవండి రాబోవు క్రైస్తవనాడుల్లో. బైబిలును మాత్రమే నమ్మండి. బైబిలుకు విరుద్ధంగా బోధించిన వారందరు దుర్బోధకులేనన్నది గమనించండి.



విదేశీయుల సొమ్ము మీ విలాసాలకా లేక పరిచర్యకా? దేవుడిచ్చిన సొమ్ముతో దేవుని ఇష్ట ప్రకారం సేవ చేయక తమిష్ట ప్రకారం సేవ చేయువారు దేవోగ్రతకు పాత్రులై నశిస్తారు. అందుకు నిదర్శనంగా ఇప్పటికే ఎందరినో చూచాము.. చూస్తూనే ఉన్నాము.. జాగ్రత్త సుమా! - వైకెయార్

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU** ON LINE A/C Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

# మే ప్రాముఖ్యత.. నాడు!



❖ క్రీ.శ. 1648లో ఎర్రకోట నిర్మాణం పూర్తయింది.
❖ క్రీ.శ. 1861లో 'గ్రేట్ కామెట్ ఆఫ్ 1861' (తోకచుక్క) ఆస్ట్రేలియాలో తొలిసారి దర్శనమిచ్చింది. ఆ తర్వాత దాదాపు 2 నెలలపాటు రోజూ సాధారణ కంటికి కనిపించింది. **మే 13**

❖ క్రీ.శ.1948లో ఇజ్రాయెల్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఓ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నట్టుగా ఆ దేశం ప్రకటించగానే చుట్టుపక్కల ఉన్న అరబ్ దేశాలు ఇజ్రాయెల్‌పై విరుచుకుపడ్డాయి. **మే 14**

❖ క్రీ.శ.1718లో లండన్‌కు చెందిన జేమ్స్ పకిల్ అనే న్యాయవాది తాను రూపొందించిన మెషిన్ గన్‌కు పేటెంటు హక్కులు పొందాడు. మొదట్లో దీన్ని 'పకిల్‌గన్' అని పిలిచేవారు. ఆధునిక మెషీన్‌గన్ల తయారీకి ఇదే మూలం. **మే 15**

❖ క్రీ.శ. 1960 ఇండియా -యు.కె. నడుమ అంతర్జాతీయ టెలెక్స్ సర్వీసు ప్రారంభమైంది. **మే 16**

❖ క్రీ.శ. 1958లో అమెరికన్ వైమానిక దళపు సూపర్ సానిక్ విమానం 'ఎఫ్ - 104 స్టార్ ఫైటర్' గంటకు 2,258.82 కి.మీ. వేగంతో ప్రయాణించి రికార్డు సృష్టించింది. **మే 18**

❖ క్రీ.శ. 1961లో సోవియెట్ యూనియన్ ప్రయోగించిన మొట్టమొదటి గ్రహాంతరయాన రోదసీనౌక 'వెనెరా -1' శుక్రగ్రహానికి లక్ష కిలోమీటర్ల సమీపంలోకి చేరుకుంది. వేరే గ్రహానికి అంత దగ్గరకు వెళ్లిన మొదటి ఉపగ్రహం అదే. **మే 19**


❖ క్రీ.శ.1570లో బెల్జియంకు చెందిన కార్టోగ్రాఫర్ అబ్రహం ఆర్టెల్స్ తొలి ఆధునిక అట్లాసును తయారు చేశాడు. **మే 20**

❖ క్రీ.శ. 1991 రాజీవ్‌గాంధీ మరణం. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడు వెళ్లిన రాజీవ్ శ్రీపెరంబుదూర్ లో మానవ బాంబుకు (థాను అసలు పేరు తెన్మొళి రాజరత్నం) బలయ్యారు.రాజీవ్ స్మృత్యర్థం మనదేశంలో ఈ రోజును ఉగ్రవాద వ్యతిరేకదినంగా ప్రకటించారు. **మే 21**

❖ క్రీ.శ. 1772లో సతీసహగమనం నిషేధం కోసం ఎంతగానో కృషిచేసిన సంఘ సంస్కర్త బ్రహ్మసమాజ స్థాపకుడూ రాజా రామ్‌మోహన్ రాయ్ జననం. **మే 22**

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

(ఐదవ భాగం)



పాస్టర్ కె. సుందర్ రాజు

అధికశాతం ప్రజలను నిర్లక్ష్యం చేయడం అనేది అన్నిటికంటే పెద్ద జాతీయ నేరం. మన నాగరికత శిధిలమవడానికి ఇది ఒక కారణం. కోట్లాది మన అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు, ఆకలి, అజ్ఞానం అనుభవిస్తున్నంత వరకూ వారి శ్రమ ద్వారా విద్య, ఐశ్వర్యం పొంది వారిని అసలు ఏమి పట్టించుకోని ప్రతి వ్యక్తి ద్రోహి అనే నేను భావిస్తాను. ఈ శ్రామిక భారతీయుల చెమట, శ్రమ ద్వారా ఐశ్వర్యం ప్రోగు చేసుకుంటూ ఖరీదైన దుస్తులు వేసుకొని విలాసాలలో మునిగి తేలే వ్యక్తులు నైతికంగా పతనం చెందారనే నేను భావిస్తాను.

ఆర్య పూర్వీకుల వారసులమని మీరు ఎంత గొప్పలు చెప్పుకున్నా, భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని ఎంత తియ్యగా ఎడతెగకుండా గానం చేసినా, అగ్రకులంలో జన్మించానని ఎంత గర్వంగా మీరు ప్రకటించుకున్నా, మీరు బ్రతికే ఉన్న వ్యక్తులమని అనుకుంటున్నారా? మూర్ఖులారా మీరు పదివేల సంవత్సరాల నాటి ఎండు పీనుగులు, ఎప్పుడో చనిపోయిన ప్రాచీన భారతీయ శవానికి కనిపించే రక్త మాంసాలు, మీరు తొందరగా ఈ మట్టిలో ఎందుకు ఖననమై పోరు, గాలిలో ఎందుకు కలిసిపోరు మీ స్థానంలో ఒక కొత్త ఉజ్వలమైన భారతదేశ సూర్యుడు ఉద్భవిస్తాడు. అధములైన వారు అధికారం చేసే రోజు ఒక నాటికి తప్పక వస్తుంది. స్వామి వివేకానంద గ్రంధము నుండి. ఈ విధముగా మతమనే మస్తు మనకు అంటుకున్నది. కులమనే కష్టాలలో కుష్టురోగులుగా మనం అనుభవిస్తున్నాము. మనము భారతీయులము. భారతదేశములో మనము హిందూ మతస్తులము కాదు, క్రైస్తవ మతస్తులము అస్సలు కూడా కాదు. ఈ రెండింటికి అర్థాలు క్రింద గమనించండి.

1. సింధూ నదీ తీరమున హిందు అనే పదము కలిగినది భారతీయుల వలన కానేకాదు. అది ఒక పారసీకుల ద్వారా కలిగిన నామకరణము. పారసీకుల దేశములో ప్రథమలెవరో పైభాగములో మీకు తెలియ పరచినాను. అది పరిశుద్ధ గ్రంధమైన బైబిల్ నందు ముద్రించబడినదనిన సత్యము క్రైస్తవులందరికి బాగుగా తెలియును. మనలను హైందవ ప్రజలు అని అంటే ఎంత బాగుండేది. సనాతన ధర్మాచారముల ప్రకారం సనాతన మతమని అంటే ఎంత బాగుండేది. ఎవరైనా కన్నతల్లిని కాదంటారా? కన్నతల్లి వంటిదే కదా దేశము. ఏ దేశములో ఉద్భవించిన మతమును ఆ దేశస్తులు తమదిగా చెప్పుకోవడంలో తప్పులేదు కాని మరో దేశ మతం పేరు మన సర్టిఫికెట్లలో ఉపయోగించడం ఎంతవరకు న్యాయమంటారు?

(ఆరవ భాగం వచ్చే సంచికలో)


అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్
వివరణ వాక్యానుసారమా?
ఈ మధ్యే టి.వి. ఛానళ్లో మాట్లాడుతూ
ఇతరగ్రంధాల్లోగల వాటినిబట్టి క్రీస్తును
బోధించుటను సమర్థించుకున్నారు.
ఆయన వాదన లేఖనాలకు
అనుకూలమా?
వ్యతిరేకమా?



వివరాలు తదుపరి సంచికల్లో..


# వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వైవాహిక జీవితాన క్రీ.శ. 15-05-2011 నాటికి రెండో సంవత్సరంలో ప్రవేశించిన నరసింగరావు పద్మ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నరసింగరావు నా తోడళ్లుడు (అన్నయ్య) జి. విష్ణుమూర్తి గంగమ్మల ద్వితీయ కుమారుడు. ప్రభువైన యేసు 'క్రైస్తవనాడు' మా ద్వారా ప్రారంభింపకమునుపే నా యొక్క ఆర్థిక స్థితిగతుల్లో ఈ కుమారుడు ఎంతగానో సహకరించేవాడు. చిన్నాన్న చిన్నమ్మలుగా మా దంపతులనెంతో ప్రేమిస్తుంటాడు. వివాహమైన తర్వాతనే క్రీస్తులో బాప్తిస్మం తీసుకున్నవాడు. మా అందరి కుటుంబక్షేమాలక్షై తన తండ్రివలే అహర్నిశలు శ్రమిస్తాడు. అందరినీ ఆదరిస్తూ చేతనైనంతలో సహకరిస్తుంటాడు. వయస్సులో చిన్నవాడైనా మా మంచి మనస్సున్న వాడు. ఈ



సంవత్సరాంతారికల్లా దేవునికృపతో తల్లిదండ్రులు కాబోతున్న కుమారుడు నరసింగరావు, కోడలు పద్మ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. క్రైస్తవనాడు పాఠకులను వారి ప్రార్థనల్లోను ఈ బిడ్డలను గుర్తుచేసుకోవాలని కోరుతూ...

- 'క్రైస్తవనాడు' బ్రదర్ కనకరాజు & ఫ్యామిలీ.


రండి ! వినండి !! సత్యమును గ్రహించండి !!!

అనకాపల్లి క్రీస్తు సంఘమువారు నిర్వహించు

**సువార్త మహాసభలు**

తేదీలు : 2011 మే 27, 28, 29 శుక్ర, శని, ఆదివారములలో

| సమయం : | బైబలు తరగతులు | సువార్త సభలు |
|---|---|---|
| | ఉ॥ 10 గం॥ల నుండి 12 గం॥ల వరకు | సా॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు |

స్థలము : డా॥ రావుగోపాలరావు కళాక్షేత్రం, అనకాపల్లి.

అంశము : మృతులలో నుండి ఆది సంభూతుడుగా లేచినవాడు (ప్రకటన 1:5)

దైవ సందేశకులు :
సహో॥ M. సామ్యూల్‌రాజు గారు (జిక్కవోలు)
సహో॥ G. వంశీభూషణం గారు (చీరాల)
సహో॥ M. జయరాజ్ గారు (తణుకు)
సహో॥ మడికి విజయకుమార్ గారు (కాకినాడ)

అందరికీ ఆహ్వానము

ఆహ్వానించువారు : క్రీస్తు సంఘము
చాకలిపేట, అగ్నిగుండం ఎదురుగా,
గవరపాలెం,అనకాపల్లి.
సెల్ : 95054 97347



సువార్తికుడు : D.V.S. ప్రకాష్


❀ ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కాని కోర్కెలను ఎప్పటికీ తీర్చలేదు -గాంధీజీ

చాకిరేవు

-ఎడిటర్

విశ్వాసులకు మాత్రమే!

మూడవ భాగం

# గందరగోళం సృష్టిస్తున్న పాస్టర్లు

## నీ భార్యా బిడ్డలు క్రీస్తు సేవ చేయకుంటే నీవు, నీసేవ, క్రీస్తులో నీ జీవితం వ్యర్థమే!

**★ ఇదిగో దేవుని తనకు దుర్గముగా నుంచుకొనక తన దన సమృద్ధియందు నమ్మిక యుంచి తన చేటును బలపరచుకొనినవాడు నీడేయని చెప్పుకొనుచు వాని చూచి నవ్వుదురు**

విశాఖలోనే కాదుగాని అన్నిచోట్లా సేవకులమని చెప్పుకుంటున్న వారి కుటుంబస్థులెందరికో అసలు క్రీస్తుసేవంటే ఏంటో తెలియదు. లేఖనాలు ఎరిగితేనే కదా సేవంటే ఏంటో తెలిసేది. ఎందరో సేవకుల పిల్లలకు బైబిలు అలంకారప్రాయమే. వాక్యం చెప్తున్నప్పుడు వింటున్న వారి ధోరణిని గమనిస్తే ఆశ్చర్యమేస్తుంది. బోధకుడేదో చెప్తున్నాడు మనకెందుకులే అన్నధోరణే అనేక కాపర్ల పిల్లల్లో కన్పడుతుంది. కొందరి పిల్లలైతే మందిరాల్లో అసలు కనబడరు. క్రైస్తవ పండగలు? పుట్టినరోజులు తదితర దినాల్లో మాత్రం ప్రత్యక్షమై తమ ఆధిక్యత? (అసలు ఉందో లేదో కూడా తెల్సుకోరు) ఇతరులకు కన్పడాలనే భ్రమతో అటుఇటు తెగ తిరుగుతుంటారు. వాక్యం చదమన్నా, ఏదైనా వివరించమన్నా వీరికి చెమటలు పట్టేస్తాయి. అదే లోకం కోసం, లోకపు విజ్ఞానం కోసమైతే వీరు అనర్గళంగా మాట్లాడేస్తారు. అది వీరి తప్పా? లేక వీరి కన్నవారైన సేవకుల తప్పా? అని ఆలోచిస్తే ముమ్మాటికి వీరి కన్నవారైన సేవకులదేనని ఇట్టే చెప్పొచ్చు. ఎందుకనగా సేవకులైన వీరెంతసేపూ పిల్లలదగ్గర లోకంలో ఉన్న గొప్పవారికోసం, వారి చదువులకోసం, వారి జీవన విధానాలను గూర్చియే మాట్లాడుతారు. అవి చిన్ననాటి నుండి వింటున్న వారి హృదయాలు వాటితోనే నిండుకొంటాయన్నది సహజాతిసహజం. తద్వారా పిల్లలైన వారు ఎదుగుతున్న కొలదీ తండ్రులు క్రీస్తుపేరున సంపాదిస్తున్న ఆస్తులయందు వాటి ద్వారా జరుపుకోగల సొంతకార్యాలయందు మాత్రమే ఆసక్తి కనబరుస్తుంటారు. క్రీస్తుతో వీరికేపని లేనట్లుంటాయి వీరి ప్రవర్తనలు చూసేవారికి. భార్యా, బిడ్డలు ఇట్టి విధంగానున్న సేవకుడు లోకంలో ఎంతటి ఘనుడుగా గుర్తింపబడినను ప్రభువు దృష్టిలో వ్యర్థుడే. లేఖనాల్లో వ్రాయబడిన ఏలీ వంటివాడే. ప్రియసేవకుల్లారా, మీరెలా ఉన్నారని కాదు గాని మీ బిడ్డలు ప్రభువునందెలా ఉన్నారో చూసుకోండి! బాగుంటే మేలు. లేకపోతే సరిచేసుకోవాలి సుమా! అంతేగాని నేనో గొప్పసేవకున్ని, బోల్డంత సంపాదించాను, నా సంఘానికెందరో వస్తుంటారు నాకే కోదువా లేదని భ్రమించవద్దు. నీకు కొదువ యేసేనని గ్రహించు. దేవునిలో (వాక్యంలో) భార్యా బిడ్డలు ఎంతగా ఎదిగితే అంతగా సమాధానం మన కుటుంబాల్లో వెల్లివిరుస్తుందని గ్రహించుకుందాం. సేవకులైన వారు ఏమి లేనివారైనను, ఎక్కువ చదువులేకున్నను దేవుని దయతో అన్ని విధాలా ఆశీర్వదించ బడుతున్నారు. ఈ విషయం ధనం కల్గిన తర్వాత మరచిపోతున్నారు. వీరి పిల్లలు ఉన్నత చదువులు చదివితేనే లోకంలో ఆశీర్వాదంగా జీవిస్తారనే భ్రమలో పడిపోతున్నారు. ఉన్నత చదువులు చదువుట తప్పని నా అభిప్రాయంకాదు. చదువులే మమల్ని ఇంతటివారిని చేసాయా అన్నది ఆయా సేవకులు గ్రహించాలి. మనల్ని పెంచి, లోకంలో అద్భుతంగా పోషిస్తున్న క్రీస్తు మన పిల్లల్ని కాచి కాపాడి పోషించలేరా? ఆలోచించండి. వీరి పిల్లల్ని ఉన్నత చదువులు (ఒకప్పుడు వీరికందనివి) చదివించే స్థితికి వీరిని చేర్చిన యేసు వీరి పిల్లల్ని కూడా మంచిస్థితిలోనే ఉంచగలరని నమ్మాలి కదా. కాబట్టి దేవునియందలి భయభక్తులతో పిల్లల్ని పెంచాలి. ప్రభువు శిక్షలోను, బోధలోను పిల్లల్ని పెంచాలని బైబిలే స్పష్టీకరిస్తుంది. అలా పెంచని ఏ సేవకుడైనా, లోకంలో ఎంతటి ఘనుడుగా కీర్తించబడుతున్నా దేవుని దృష్టిలో (లేఖనాలప్రకారం) అవివేకిగానే గుర్తించొచ్చు. అట్టివారి సేవ లోకంలో ఎలాంటిదిగా గుర్తించ బడుతుందంటే.... గ్రూపులు కట్టేవారిగా, గ్రూపుకు నాయకులుగా, వీరిలాంటి వారైన ప్రతి గ్రూపు నాయకులను కలుసుకొంటూ దేవుడిచ్చిన సమయాన్ని ఆయనకై వినియోగించక అనేక మందిచే ఛీదరించబడి, హాస్యాస్పదంగా ఎగతాళిచేయ బడుతుంది, జాగ్రత్త సుమా! విశ్వాసులెవరైనా పై కోవలోనున్న సేవకులతో సహవాసం కలిగిఉంటే జాగ్రత్తపడాలి. వారినే ఘనులుగా భావించి వారు చెప్పిందే గొప్పని భావించరాదు. లేఖనాల యందు ఏమి ఉందో ఎరుగుతూ క్రీస్తులో పెరగాలి.

**★ ఘనులైన వారియొద్ద పోయెదను వారితో మాట్లాడెదను, వారు యెహోవా మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎదిగినవారై యుందురుగదా అని నేననుకొంటిని.**

ప్రియ విశ్వాసులూ! మీ సేవకుని పై వచనంలో వలే భావించి వెళ్లారనుకోండి ఇక అంతే సంగతులు. అటువంటి వారిని దేవుడు తర్వాత వచనంలో ఏమంటున్నాడో కూడా చదవండి....

**★ అయితే ఒకడు తప్పకుండ వారు కాడిని విరిచిన వారు గాను, కట్లను తెంపుకొనినవారుగాను ఉన్నారు. తిరుగుబాటు చేసి బహుగా విశ్వాసఘూతకులైరి.....**

చదివారుగా, యేసుకాడి ఎంతో సుళువని, బహుతేలికని వ్రాయబడింది. దాన్ని విరిచే వారేనట పై కోవకు చెందిన సేవకులు. దేవుడు విధించిన కట్లను తెంపుకొని నిర్భయంగా తమ తమ భోగాలయందు ఆసక్తి కలిగి జీవిస్తుంటారు. అందువల్లే వీరి భయం వీరి భార్యా బిడ్డలకే ఉండదు. ఇక గుడ్డిగా వీరిని మాత్రమే అనుసరించే సంఘస్థులకేం ఉంటుంది. ప్రభువునందు తోటి సహోదర సహోదరీలందరికి నా విన్నపమొకటే. మీ కాపరి లేక సేవకులెటువంటివారో లేఖనాల వెలుగులో పరీక్షించండి. దేవుని (వాక్యము) నందు వారి కుటుంబానికి ఏపాటి ఆసక్తి గలదో పరీక్షించుకొంటుండాలి. ప్రభువుకు మహిమగా లేకుంటే ప్రశ్నించి ఇష్టపడితే సరిచేయండి. ఇష్టపడకపోతే విడిచిపెట్టండి. దేవునియందలి భయభక్తులున్న కుటుంబం గల కాపరి లేక సేవకుని యొద్దకు వెళ్లేందుకు సంకోచించకండి. ప్రశ్నించుట సరికాదేమోననే అమాయకపు ఆలోచనలు మీకెట్టి పరిస్థితులలోను రాకుండునట్లు లేఖనాలయందు బలపడండి. మీ కాపరి లేక సేవకుని కుటుంబస్థుల ప్రవర్తనను బట్టి ప్రభువులో వారేపాటి ఫలించిందీ ఇట్టే మీకు తెలిసి పోతుంది. కాబట్టి ఇకపైనైనా సేవకుల్ని, వారి స్థితి గతుల్ని అంచనా వేయండి. వారెంతసేపూ పరుల మేలు కోరుతున్నారా లేక వారిని గూర్చి మాత్రమే ఆలోచనలతో దినమంతా గడుపుతున్నారాయని గ్రహించండి. వారి సొంత కార్యాలను గూర్చి మాత్రమే ఆలోచించువారు మీగురించేమి ఆలోచించగలరు. ఇక ప్రభువు కార్యాలెలా చూడగలరు. క్రీస్తులో వారి కుటుంబాలను మలచ లేని సేవకుడనిపించు కుంటున్న వారెంతటివారైనా దేవుని దృష్టిలో వ్యర్థులేయని ప్రకటించండి. అప్పుడు మనకు దేవుడే తగు సహాయం దయ చేయును. అటువంటి సేవకులను గూర్చి ఇంకో లేఖనం చూడండి.....

***★ వీరు ఎన్నికలేనివారైయుండి యెహోవా మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎరుగక బుద్ధి హీనులైయున్నారు.***

విశ్వాసులూ మీ కాపర్ల విషయమై జాగ్రత్త సుమా!

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



✻ ప్రపంచ జనాభాలో సగం మందికి అన్నమే ప్రధానాహారం. ఎందుకంటే అన్నం తినే దేశాల జనాభానే ఎక్కువ కాబట్టి.



✻ చేతి గోరులో తెలుపుగా ఉండే ప్రదేశాన్ని 'లూనాలా' అంటారు.



✻ మనిషి మెదడు పద్దెనిమిది సంవత్సరాల తరవాత పెరగదు. అంటే తెలివిలో కాదు పరిమాణంలో.

✻ ఆడవాళ్లకంటే మగవాళ్లకే ఎక్కిళ్లు ఎక్కువగా వస్తాయట!

✻ స్వాహిలీ భాషలో ఒబామా అంటే 'దీవించే వాడు' అని అర్థం





✻ సాఫ్ట్ డ్రింక్‌లను ప్లాస్టిక్ బాటిల్స్‌లో అమ్మడం 1970లో ప్రారంభమైంది.

✻ ప్రపంచం మొత్తం మీద పరిశుభ్రమైన దేశం సింగపూర్, స్విట్జర్‌టాండ్ కాదు... టాస్కేనియా.


✻ కెన్యాలో సగం జనాభా పదిహేనేళ్లలోపు వారే.

✻ అబ్బాయిలు ఎక్కువగా పగటివేళల్లో, అమ్మాయిలు రాత్రి వేళల్లో పుడతారట.



✻ మూడు నెలల వయసు వచ్చే వరకు పిల్లలు ఎంత ఏడ్చినా కన్నీళ్లు రావు వాళ్లకి.

✻ జార్జిబుష్ ఒకసారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కి అరెస్టయ్యాడట. అప్పుడతని వయసు ముప్పయ్యేళ్లు.



✻ ఇంగ్లండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తమ పిల్లలకు 'రమ్'తో తలపై మర్దన చేస్తారు. అలా చేస్తే అదృష్టం వరిస్తుందని ఆ తల్లిదండ్రుల నమ్మకం.

✻ ఫిబ్రవరి 29న పుట్టినరోజు జరుపుకునే వాళ్లు ప్రపంచంలో సుమారు ఐదు లక్షల మంది ఉన్నారు. ఆ రోజు బర్త్‌డే వచ్చే వాళ్లు ప్రతి పది లక్షల మందిలో 684 మంది, ప్రతి 1461 మందిలో ఒకరుంటారట.

✻ పట్టుకున్న చేపల్లో మూడొంతులు తినడానికి ఉపయోగపడుతున్నారు. మిగతావి సబ్బులు, రసాయన ఎరువుల తయారీ కోసం వాడుతున్నారు.

బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

'అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం' అన్న బైబిలు మాటను బట్టి

# 'బైబిల్ బాగోతం' పుస్తకంలో కోనా వీరబ్రహ్మం (కృష్ణాజిల్లా) లేవనెత్తిన ప్రశ్నలకు 'క్రైస్తవనాడు' కనకరాజు జవాబులు

**(1)భార్యను విడనాడితే ఆమే వ్యభిచారి అవుతుంది. అలాగే విడువబడిన దాని చేసికొనువాడు వ్యభిచరించుచున్నాడు. (2) భార్యను భర్త విడిస్తే ఆమెను వ్యభిచారిణిగా మారుస్తున్నాడని బైబిలంటుంది. ఇదెంతవరకు న్యాయం? (3) భర్త వదిలేస్తే నిందపడాల్సింది స్త్రీయేనన్న బైబిలు చెప్పే న్యాయం! మగవాని తప్పుకి శిక్ష స్త్రీకా? (4) అన్ని మతగ్రంథాల్లాగానే బైబిలు కూడా స్త్రీలను దారునంగా కించపరచింది. బైబిలు రచయితలను కూడా పురుషాహంకారం వదల్లేదు. అందుకే స్త్రీల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా రాసారు. ఈ విషయంలో మతగ్రంథాలు పోటీ పడ్డాయి. (5) భార్యను వడనాడిన భర్తను పల్లెత్తు మాటనకుండా ఆమెను మాత్రం వ్యభిచారిణి అవుతుందని సూత్రీకరించాడు యేసు. ఆయన దృష్టిలో స్త్రీకి సొంత వ్యక్తిత్వం ఉండదు. మొగుడు వదిలేసిన ఆడది చెడిపోతుందని యేసు చెప్తున్నాడు. వదిలేసిన మొగుడు మాత్రం చెడిపోడు. (6) తన జన్మ కారణాన్ని బట్టి తన తల్లి మీద సదభిప్రాయం లేకే ఆయన స్త్రీలపై అలాంటి నీచ అభిప్రాయాలు వ్యక్తపరచాడు. (7) పౌలు అభిప్రాయంలో భర్త మరణిస్తే భార్య విధవరాలుగా ఉంటేనే ధన్యురాలు. భర్తగురించి అలా చెప్పలేదెందుకు?**

## బ్రదర్ కనకరాజు జవాబులు చదవండి..

బైబిలు పురుష పక్షపాతి, స్త్రీలను చిన్నచూపు చూస్తుంది. వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీసేదిగా ఉందన్న 'బైబిలు భాగోతం' రచయిత కోన వీరబ్రహ్మం అభిప్రాయం తప్పు. అలాగే కోట్లాదిమంది మాబోటి వారిచే మిగితా ప్రపంచ జనాంగానికి ప్రకటించబడుతున్న యేసుక్రీస్తుపై వ్యక్తిగతంగా కించపరచే దూషణ పలుకుట రచయిత కుసంస్కారాన్ని బయల్పరస్తుంది. ప్రభువైన యేసు తన తల్లిని తండ్రిని గౌరవించి సన్మానించనిచో దేవుని వాక్యానికి ఆయనే వ్యతిరేకులైపోయేవారు. తాను సిలువ పైనున్నప్పుడు కూడా తల్లి బాధ్యతను తను ప్రేమించే శిష్యునికి అప్పగించారు. అది అప్పుడే కాదు గాని ఇప్పటికి ఎప్పటికీ ఎందరో పిల్లలకు తలిదండ్రుల యెడల నెరవేర్చి చూపాల్సిన బాధ్యతను గుర్తుచేస్తూనే ఉంటుంది.

ఇతర మత గ్రంథాలతో బైబిలును పోల్చుట తప్పు. ఏ గ్రంథంతోనైనా మరోగ్రంథాన్ని సరిపోల్చుట తగదు. బైబిలు మత గ్రంథంకాదన్నది గమనార్హం. దేవుని గూర్చి తెలిపే మార్గదర్శిని బైబిలు. ఇక స్త్రీ పురుష సంబంధాల యెడల దైవోద్దేశం ఎలా ఉందో చూద్దాం. దేవుని ఉద్దేశ్యాలు మనందరిలో ఎలా నెరవేరాలని దేవుడు కోరుకున్నారో తెలిపే సుళువైన పుస్తకమే బైబిలు. ఇది క్రైస్తవుల సంపూర్ణ నమ్మకం. బైబిలు దేవుని ఉద్దేశ్యాలను ఓ క్రమంలో తెలుపుతుంది. ఎల్‌కెజి నుండి పిజి వరకు విద్యార్థుల విజ్ఞాన వికాశాలకు పాఠ్యాంశాలు అంతకంతకు పెంచుతుంటారు. అలానే దేవుడు మానవజ్ఞానం వికసిస్తున్న కొలదీ ఆయా కాలాల్లో అందుకు తగ్గట్లే తన్ను తెలుసుకొనేందుకు ఆయా వ్యక్తులనేర్పరచుకొన్నారు. వారిచే తన గ్రంథాన్ని వ్రాయించి భద్రపరచి నేడు మన చేతుల్లో బైబిలుగా ఉంచారు. ఏ విషయ పరిజ్ఞానం కోసమైన సంపూర్ణంగా ఎరిగేందుకు బైబిల్లో ఆ విషయానికి సంబంధించిన వాక్యాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతికి ఓ వరుసలో చదవాలి. అప్పుడే అందుకు సంబంధించిన దైవోద్దేశ్యాన్ని మనం సుళువుగా ఆకలింపు చేసుకొంటూ గ్రహించగలం. ఇది 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ చెబుతున్నదే. అందుక్కూడా మాకు బైబిలే ఆధారం.

★ **యెహోవా తన నీతినిబట్టి సంతోషముగలవాడై 'ఉపదేశక్రమమొకటి' ఘనపరచి గొప్పచేసెను.**

దేవుని వాక్యాన్ని ఓ క్రమంలో చదువుతూ గ్రహిస్తే దేవుడు స్త్రీ పురుషులను సమానంగానే చూచారని ఇట్టే తెలుసుకోగలం. భార్యను విడనాడితే ఆమె తనంత తానే వ్యభిచారిణిగా అవుతుందన్నది దైవోద్దేశ్యం కాదు. మనుష్యులు భార్యాభర్తలను విడిగా చూస్తారు. విడిగానే మాట్లాడుటా మనం వింటుంటాం. కానీ దేవుడు వారిద్దరినీ ఇద్దరిగా గాక 'ఏక శరీరంగా' చూస్తున్నారు. అందువల్ల వారు విడిపోవుటకు దేవుడు ఎక్కడా ఎప్పుడు అనుమతించలేదు. యేసుక్రీస్తుని కూడా పరిశయ్యులు ఈ విషయంలోనే శోధించారు. మోషే 'పరిత్యాగ పత్రిక' ఇచ్చి వీడిపోవచ్చని చెప్పాడు కదాయని కూడా వారు యేసుని ప్రశ్నించారు. దానికాయన మీ హృదయ కాఠిన్యాన్ని బట్టే మోషే అలా చెప్పాడు గాని సృష్టి ఆది నుంచి అలా లేదని ఖండితంగా చెప్పారు. భార్యను భర్త విడిచిపెట్టాలంటే ఆమె వ్యభిచారం చేస్తేనే విడిచిపెట్టొచ్చన్నది మోషే నియమించిన విధి. అందువల్ల భార్యను భర్త విడిచిపెట్టుటవలన మోషే చెప్పినట్లు ఆ భర్తే ఆమెను వ్యభిచారంటున్నాడన్నది గమనార్హం. భర్త విడుచుట వల్ల తన భార్యను తానే సమాజానికి వ్యభిచారినిగా నిరూపిస్తున్నట్లు. అంతేగాని భార్యా తానిష్టప్రకారం వ్యభిచారం చేస్తుందని కాదు. ఆమె తనకు తానుగా వ్యభిచారిణి అగుటలేదు. భర్త భార్యను వ్యభిచారిణిగా ముద్రవేసి నిరూపించి విడిస్తే ఆమెను వ్యభిచారిణి గానే నాడున్న సమాజం మోషే ఆజ్ఞనుబట్టి గుర్తించేది. దాన్నే యేసు పలికారు. అందుక్కారణం ఆయన లేఖనాలను కొట్టివేయుటకు గాక నెరవేర్చుటకే వచ్చారన్నది బైబిలు చదివిన ప్రతివారికి తెలుసు. మోషే ఆజ్ఞనుబట్టి విడువబడినామెను పెండ్లాడినా, కూడినా ఆమె వ్యభిచారిణి కాబట్టి ఆమెను కలిసిన వాడు వ్యభిచారం చేసినట్లు కాదా?

దేవుడు భార్యభర్తలు ఒకరియెడల ఒకరు ప్రేమ కలిగి యుండేందుకు, కుటుంబ పరంగా తన ఆశీర్వాదాలు పొందేందుకు కారణమయ్యే అనేక వాక్యాలను బైబిల్లో వ్రాయించారు. అలాగే పురుషుని యెడల స్త్రీకి, స్త్రీ యెడల పురుషునికి గల సంబంధాలను పటిష్టపరిచేందుకు ఇచ్చిన కొన్ని వాక్యాలు.

★ **భర్త తన భార్యను పరిత్యజింపకూడదు.** దీన్ని ఆచరించిన ఏ క్రైస్తవుడు తన భార్యను విడువడు.

★ **భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి, వారిని నిష్టురపెట్టకుడి.** ఇదెంత కష్టతరమో ఆచరించుటకు ప్రయత్నిస్తే తెలుస్తుంది. ఎంతకష్టమైనా తప్పక ప్రయత్నించాలి. తద్వారా దేవునికిష్టుడవాలి.

★ **జీవమును కృపావరములో మీ భార్యలు మీతో పాలివారైయున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి.**

పై వాక్యాలు భర్తలు నెరవేర్చాలన్నది దేవుని ఉద్దేశ్యం. అవి ఆచరించుటకు ఎంతో ప్రేమ, శ్రమ, ఓర్పు, నేర్పు కావాలి. ఇవన్నీ భార్యలను ఎంతో సంతోష పరుస్తాయి. వారికనుకూలమైనవి. వీటిని బట్టి దేవుని పురుష పక్షపాతి అని ఎవరైనా అనగలరా? అలాగని చెప్పి దేవుడు స్త్రీ పక్షపాతి కారు. ఆయనకు ఇద్దరూ పిల్లలే. కాబట్టి ఇద్దరూ సమానమే. వారిని నిర్మించిన వారాయన కాబట్టే వారి శరీర స్వభావాలను బట్టి ఎవరికి ఏం చెప్పాలో వారికి అవే చెప్పారు. భర్తను భార్యను సమానంగా ప్రేమించి వారి ద్వారా కుటుంబాలను కోరుకున్నారు. ఆ కుటుంబాలను దీవిస్తూ విస్తరిస్తున్నారు. భర్తకు భార్యను ప్రేమించమని చెప్పి ఊరుకోలేదు. సన్మానించమన్నారు. సన్మానమంటే? ఎవరైనా ఓ పెద్దవారిని వేదికపైకి పిలచి సముచిత రీతిన సత్కరించుట అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయుటకు కొన్ని రోజుల ముందునుంచే సిద్ధమవుట మనం చూస్తున్నాం. దేవుడు తల్లిదండ్రులను సన్మానించమని వారి పిల్లలకు చెప్పారు. ఆ తర్వాత చూస్తే భార్యను సన్మానించమని భర్తకు మాత్రమే చెప్పారు దేవుడు. భర్తను సన్మానించమని భార్యకు చెప్పలేదు. ఇప్పుడు ఆలోచించండి దేవుడు ఎవరి పక్షం?

జీవమనే కృపావరం దేవుని ఉచిత కృపని బైబిలు చెబుతుంది. ఆ కృపలో భర్తలు పాలు పంచుకొవాలంటే భార్యలు పాలివారవాలి. లేకుంటే జీవమనే కృపావరం లేనట్లేనని గ్రహించగలం. భర్త భార్యను సరిత్యజింపకూడదని ఖండితంగా చెప్పారు. ఈ మాటా భర్తకే చెప్పారు దేవుడు. ఎందుకంటే క్రీస్తు సంఘాన్ని ప్రేమించారు. సంఘము క్రీస్తుకు భార్యని బైబిల్లో చదువగలం.

క్రీస్తు సంఘాన్ని ప్రేమించినంతగా అనగా కళంకమైనా, ముడతయైనా, అట్టిది మరి ఏదైనా ఉన్నా సంఘాన్ని క్రీస్తు ప్రేమించారు.. వాక్యముతో పవిత్రపరస్తున్నారు. భర్త కూడా భార్య యెడల అట్టిప్రేమే కలిగుండాలన్నారు.

★ **పురుషులు కూడా తమ స్వశరీరములనువలె తమ భార్యలను ప్రేమింపబద్ధులైయున్నారు. "తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు".** ఎందరు భర్తలు తమ స్వంత శరీరాన్ని ప్రేమించినట్లు తమ భార్యలను ప్రేమిస్తున్నారు? అందరూ ప్రేమించాలన్నదే దేవుని కోరిక.

★ **మీలో ప్రతి పురుషుడును "తననువలె" తన భార్యను ప్రేమింపవలెను. భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను.** తన్నుతాను ప్రేమించుకున్నట్లు భార్యను ప్రేమించమని భర్తకు చెప్పారు దేవుడు. కాని భార్యకైతే భర్తయెడల భయము కలిగియుంటే చాలన్నారు. ఎవరిది సుళువు?

పై వాక్యాలు కూడా స్త్రీలకు సుళువైన కట్టడలుగా ఉన్నాయి గాని పురుషులను మాత్రం చాలా శిక్షణకు గురిచేస్తాయన్నది గమనార్హం.

పౌలు ద్వారా దేవుడు వ్రాయిస్తూ విధవరాలు ప్రభువునందు మాత్రమే పెండ్లి చేసుకోవాలన్నారు. 13లో

# 'క్రైస్తవనాడు' కనకరాజు బ్రదర్ మాత్రమే 'రెవరెండ్' కాదు!

మొన్నీమధ్య తూ.గో జిల్లా నుంచి వెలువడుతున్న ఓ వారపత్రిక(?) లో క్రైస్తవనాడు ఎడిటర్ బ్రదర్ కనకరాజుని గురించి రాస్తూ పేరుకి ముందర రెవ. అని ప్రచురించారు. అలా వేయుట తప్పని తాను రెవరెండ్‌ను కానని బ్రదర్‌ని మాత్రమేనని, తనను బ్రదర్ కనకరాజు అంటేనే సంతోషిస్తానన్నారు. అందుకు తగ్గ వివరణ 'బ్రదర్ అంటే' అన్న ఆర్టికల్ మనుపటి క్రైస్తవనాడులో ఇచ్చామని చెప్పారు. 'బ్రదర్' అన్న పదానికి బైబిలు ఇచ్చే భరోసా దేవుని కుమారుడైన యేసుక్రీస్తుకి తమ్ముడని. అంతకంటే 'గొప్ప' పిలుపు ఈ లోకాన ఇంకేదీలేదన్నది నేనెరుగుదునన్నారు. అందువల్ల ఇకపై ఎవరైనా తన గురించి వ్రాయునప్పుడు తన పేరుకి ముందర 'బ్రదర్' అని వ్రాస్తేనే నాకు సంతోషమని మన ఎడిటర్ బ్రదర్ వై. కనకరాజు నిర్ద్వందంగా ఈ ప్రతినిధికి తెలిపారు.

*- క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖ.*

**లోకోక్తి : నిజాయితీగల సేవలో నుండియే అధికారం పుట్టుకు వస్తుంది - గాంధీజీ**

# 'క్రైస్తవనాడు' ఆధిక్యతల్లో కొన్ని...

*దేవుని ప్రేమ.. దైవ కుమారుడైన క్రీస్తు కృప.. పరిశుద్ధాత్మునిగా ఆయనతో అన్యోన్య సహవాసం కలిగుంది. అందువల్లే అతితక్కువ సమయంలో ఘనమైన విస్తరణ సాధ్యమైంది. తద్వారా రాష్ట్రాలు దాటిన పాఠకులున్నారు. ఇంతేనా? కాదు కాదు ఇంకా ఎంతో ఎంతేంతో ఉంది. అందుకొంత ఇప్పుడు ఇక్కడ చదవండి...*

- ❑ *జీవిత చందాలు అడగదు. అలా అడుగుట వాక్యానికి విరుద్ధం.*
- ❑ *మీరే పోషించాలని ఎవరినీ అడుక్కొనే దౌర్భాగ్యం అసలే లేదు.*
- ❑ *ఇతర పేపర్లు, పత్రికల్లోనున్న అడ్వర్టైజ్‌మెంట్లు చూచి వారిని కలసి మాకు ఇవ్వండి. సహకరించండని అడిగే దీనస్థితి లేదు... ఇకపై రాదు.*
- ❑ *కేవలం అడ్వర్టైజ్‌మెంట్లతో పేపరు నింపి వాటితోనే బ్రతుకీడ్వాలనే దుర్భరపరిస్థితికి తావులేదు.*
- ❑ *అందరికీ ఉపయోగపడే విధంగా బైబిల్లోగల 'గొప్ప సంగతులను' ప్రతీ పక్షానికి విడుదలయ్యే పేపర్లో ఉండేట్లు చూచుకొంటుంది.*

*(రాబోవు పేపర్లలలో మరికొన్ని... వేచిచూడండి)*



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను**
**పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!**

**బైబిలు నేర్చుకోండి.. నేర్పండి! దుర్బోధలు మానండి.. ఖండించండి!!**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దేవునికో భాష?

-వైకెయార్

**లో**కంలో క్రైస్తవులనబడుతున్న వారిలో బైబిలును మాత్రం చదివి గ్రహించువారు అత్యల్పంగానే కన్పడతారు. అందువల్లే సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. ఎవడి బుర్రలోకి వచ్చింది వాడికే కరెక్టు. అలా బ్రతికేస్తుంటారు. దేవుని ఉద్దేశ్యమేంటో గ్రహించేవారే దేవుని ఇతరులకు చెప్పగలరు. దేవుని కార్యాలు చేయగలరు. అంతేగాని తమ బుర్రలోకి వచ్చిందే దేవుని ఉద్దేశ్యమనుకున్నవారు దౌర్భాగ్యులు. అట్టివారిలో విదేశీయులు, స్వదేశీయులూ ఉన్నారు. దేవుని ఉద్దేశ్యాన్ని లేఖనాల ప్రకారం గమనించని విదేశీయుల్లోనే ఈ దౌర్భాగ్యపు జాఢ్యం ఎక్కువ. వారిచ్చే 'డబ్బుతో' ఇక్కడ 'సేవలు' వెలగబెడ్తున్నవారికి ఆ జాఢ్యం బాగా వంటపడుతుంది. వారే వీరికి దైవాలు! వారు చెప్పింది తప్పని తెలిసినా అడిగే దమ్ము ఇక్కడ సేవలు చేస్తున్నామంటూ 'లోకంలో' దర్పం వెలిబుచ్చుతున్న వీరికి లేదు. అందుక్కారణం కేవలం 'డబ్బు' అనుట నిర్వివాదం. అలాగని చెప్పి వీరేమి చదువు లేని వారా లేక దైవాత్మ పొందడానికి అనర్హులా? అంటే కాదనే చెప్పొచ్చు. సేవలు వెలగబెడ్తున్న వారిలో అత్యధికులు విధ్యావంతులే. వారి విద్య డబ్బులిచ్చిన దౌర్భాగ్యపు బోధకుల్ని ప్రశ్నించలేదు.. తప్పని చెప్పలేదు. అందుకు అక్షరసాక్ష్యంగా డబ్బును ప్రేమించి పరిచర్య యొక్క ఔన్నత్యాన్ని గుర్తించక చెడిపోయినట్లు బైబిల్లో 'ఇస్కరియోతు యూదా'ను గురించి దేవుడు వ్రాయించారు. అలాగే విదేశీయుల ధనప్రవాహం ఇక్కడి వారిని లొంగదీసుకుంటూనే ఉంది. అందుకు తార్కాణంగా అనేక అసంబద్ధ విషయాలు.. తప్పుడు సిద్ధాంతాలు,రాతలు ఇక్కడ సాతాను తంత్రంతో బోధించబడుతూ రాజ్యమేలుతున్నాయనుట ఆలోచించు వారికి సుళువుగానే అవగతమౌతుంది. అలాంటి సిద్ధాంతాలు.. తద్వారా చెప్పబడుతున్న దుర్బోధకులకు లేఖనానుసారంగా ఇకపై స్వస్తి చెప్పనున్నాం. చదవండి... చదివి లేఖనాల్లో సరిచూడండి. బైబిలును ఎరిగితే ఏమొస్తుందన్న అమాయక అజ్ఞాన ఆలోచన వీడండి. బైబిలును ఎరిగిన వారే దేవునికిష్టులు. ఎందుకనగా బైబిలు ద్వారా తనను, తన కుమారుడైన యేసుక్రీస్తుని ఎరుగుతారన్నదే దేవుని ఉద్దేశ్యం. అట్టివారికే నిత్యజీవమని యేసే చెప్పారు. అందుకనుగుణంగానే దేవుని ప్రేమించువారికి అనగా పిలువబడి వాక్యాన్ని ఎరుగుతున్న వారికి మేలుకలుగుటకై 'సమస్తము' 'సమకూడి' జరుగుతాయని దేవుడే పౌలు ద్వారా చెప్పించారు. అందుకు మా కుటుంబమూ ఓ నిదర్శనమని ఘంటాపథంగా చెప్పేందుకు దేవుడు మాకిచ్చిందే మీ చేతుల్లోనున్న 'క్రైస్తవనాడు' పేపరు. నేను కేవలం క్రీ.శ. 2004 నుంచి మాత్రమే బైబిలును చదువుట ప్రారంభించా. అది ముగియాలంటే నాకున్న ఈ చిన్న జీవితం సరిపోతుందనిపిస్తుంది. ఇది నిజం. బైబిల్‌ని అన్నిసార్లు చదివాను, ఇన్నిసార్లు చదివాను అని లెక్కలు చెప్పుట తగదు సుమా! చదువుట వలన ప్రయోజనం ఏముంది? అయినా తండ్రియైన దేవున్ని ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని అన్నిసార్లు చదివేయగలమా? మనకు పుట్టిన బిడ్డల మనస్సులనే సంపూర్తిగా చదవగలుగుతున్నామా? అనేక సంవత్సరాలు కాపురము చేస్తున్న భార్యభర్తలే ఒకరిని గూర్చి ఒకరు ఎంతవరకు అవగాహన చేసుకుంటున్నారు? ఆలోచించాలి. దేవుడు ఎవరెవరికి ఎంతెంత సమయం తనయందు ఇవ్వాలో ఎరిగినవారు. మన జీవితాల్లో కూడా అంత సమయాన్నే 'ఆయన సేవచేయుటకు' ఇస్తారు. ఇంకా ఎక్కువ సమయం ఇస్తే బాగున్ను, లేక ఇప్పుడు దేవుని అంగీకరించిన సమయాని కంటే ముందే ఆయన్ని అంగీకరించియుంటే ఇంకా ఎంతో బాగుండేదని ఆలోచించరాదు. అలా అన్పించుట తప్పు. దేవుడిచ్చిన సమయం చాలు. కాబట్టి నా శరీరమందు నేను చేయగల 'ఆయన పనికి' ఈ జీవితం చాలన్నది ఆయన నిర్ణయం. అది నాకు శిరోధార్యం. అంటే క్రీ.శ. 1998కి ముందే నేను క్రీస్తుమార్గానికి వస్తే ఇంకా బాగుండునన్న ఆలోచనే నాకు రాకూడదన్నమాట! మనం పిలువబడినప్పటినుంచి ఆయన పని చేయుటయందే అత్యాసక్తి కలిగుండాలి. పాఠకులైన మీ ఆలోచనలెలా ఉన్నాయి? ఓసారి సరిచూచుకోండి. దేవుడిచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 'లోకంలో' ఆధిక్యతల కోసం వెంపర్లాటలో పడినపాట్లకు మన బ్రతుకుల్లో బైబిలు ఎరుగక గతించిన కాలమే చాలునన్నది గమనార్హం. ఇప్పటి వరకు మీరు ఓ అవగాహన కొచ్చేందుకే ఇది వ్రాసాను. ఇక అంశంలో కెళ్దామా మరి!

### దేవునికో భాష?

ఒకరు హెబ్రీభాష, మరొకరు లాటిన్, వేరొకరు గ్రీకు ఇలా ఎవరికి తోచింది లేక వారికి బోధించబడిందాన్ని వారు అమాయకులైన విశ్వాసులపై రుద్దేస్తుంటారు. ఇష్టానుసారంగా పుస్తకాలు రాసి పడేస్తుంటారు. అందుకు సహకరించేందుకు విదేశీ, స్వదేశీ లేఖనాలెరుగని పిచ్చోళ్లు ఉండనే ఉన్నారు. వారిచ్చిందాంట్లో కొంత వీరి వెర్రి పుస్తకాలకు, మిగతాదంతా వీరి విలాసాలకు. ఇదీ నేడు అనేకచోట్ల జరుగుతున్న... కన్పడుతున్న తంతు.

అసలు ఇంతకూ దేవునికి బాషంటూ ఉందా? ఉంటే మనకు అర్థమౌతుందా? దానికెన్ని అక్షరాలు? అవెలాఉంటాయి? ఇలా అనేక ప్రశ్నలను మేం అడుగుతున్నాం. ఎవరైనా లేఖనాలనుసారంగా బదులివ్వవచ్చు. దాన్నీ మేం ఏమాత్రం మార్చకుండా ప్రచురిస్తాం. అందుకు మీరెట్టి రుసుము చెల్లించక్కర్లేదు. దేవునిగూర్చి లేఖనానుసారంగా వివరించు వారెవ్వరి దగ్గరా 'క్రైస్తవనాడు' ధనాన్ని ఆశించదు. రండి! మీ మీ వివరణలు పంపండి!! ప్రచురించుకొని అనేకులను మేల్కొలపండి!!!

**★ భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను.**

భాషలన్నవి దేవుడు ఏర్పరచినవని బైబిలు సాక్ష్యమిస్తుంది. అందువల్లే ఫలానా భాష నేను కనిపెట్టానని ఎవరూ చెప్పలేకున్నారు. ప్రపంచ భాషలు మొదట ఎవరు కనిపెట్టారు ఎలా ప్రాచుర్యం లోకొచ్చాయన్న దానికి సరైన సమాధానం ఎవరి దగ్గరా లేదు. అది చాలా ఆశ్చర్యకారణం. అవును, దేవుడు ఆశ్చర్యకరుడు. కాబట్టే ఆయన మన యెడల చేస్తున్నవన్నీ ఆశ్చర్యంగానే అన్పిస్తాయి.. కన్పిస్తాయి. భూమిని దేశాలుగా 'పెలెగు' అనువాని దినములలో విభాగింపబడినట్లు ఆదికాండములో చూడగలం. అంతకు మునుపు భూమిపై ఒకే భాష ఉండేదని దాన్నిబట్టి అందరూ మాట్లాడేవారని గ్రహిస్తున్నాం. ఆ భాషేంటో దేవుడు బయల్పరచలేదు. దేవుడు చెప్పనిదాన్ని తగుదునమ్మా అంటూ చెప్పేవాడు మూర్ఖుడు. ఆనాడు వారిని భూమియందంతటా దేవుడు చెదరగొట్టినప్పుడు వారికి భాషలను దేవుడే ఏర్పాటు చేశారని బైబిలును బట్టి గ్రహించగలం.

**★ వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి 'భాషను' తారుమారుచేయుదము రండని అనుకొనెను.**

భాషలు ఏర్పరచకమునుపు ఒక భాష ఉండేదని పై వాక్య భావం. అది నాడున్నవారికి ఇవ్వబడింది. దాని ద్వారానే దేవుడు అప్పటి వారితో మాట్లాడేవారని స్పష్టంగా ఎరుగగలం. దాన్ని 'తారుమారు' చేసి అప్పటి జనాంగాన్ని భూమియందంతటా దేవుడే చెదరగొట్టారు. అది దేవుని సంకల్పం. ఆ సంకల్పానికి నెరవేర్పే ఆయా జనాంగాలకి ఆయా భాషల ఏర్పాటు.

దేవుని చిత్తప్రకారం జనులు భూమియందంతటా విస్తరించాలి. అందువల్లే విభజింపబడిన వారందరికి ఒక్కోభాషను దేవుడే ఇచ్చారు. భాషలను గూర్చి అట్టి సాక్ష్యము బైబిల్లో చూడగలుగుట మనకున్న భాగ్యము. భాషలను మనకోసం ఏర్పరచిన దేవునికి ఏ భాష ప్రీతిపాత్రమైనదో ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరికైనా బైబిల్లో చెప్పినట్లు చదివారా?

బైబిల్లోగల దేవుని మాటలకు విపరీతార్థాలు తీసే దౌర్భాగ్యులు అనేక రకాల వాదాలు చేస్తుంటారు. అట్టి వారందరూ వారు 'తమ వాదములయందు వ్యర్థులైరి' అన్న దేవుని మాటకు సాక్షులు. దౌర్భాగ్యులంటే 'భాగ్యమైన' వాక్యం లేనివారు. వాక్యం లేకుంటే మార్గం తప్పిపోతారు. దేవుని (వాక్యము) మార్గము అనుసరించక 'త్రోవ నుండి తొలగిపోయి సాతానును వెంబడించిన వారైరి' అన్న మరో దేవుని మాటను తమ బ్రతుకుల్లో తప్పక నెరవేర్చుకోగలరు. అట్టివారు సాతాను వల్ల తమ ఆధిక్యతను అప్పటికే చూపగలరేమోగాని రానురాను చెడిపోతారు. తమ సాక్ష్యలను, కుటుంబసాక్ష్యాలను పోగొట్టుకుంటారు. ఇప్పటికే ఎందరో అట్టి వారున్నారు. రాబోవు తరంలోనూ ఉంటారు. కాబట్టి ఏది 'దేవుని మాట' మరింకేది 'సాతాను బాట' అన్నది అతి జాగ్రత్తగా చూచుకోవాలి. 'సత్యవాక్యమును సరిగా విభజించి' చదవాలన్నది దేవుని ఉద్దేశం. అది గమనించండి. దేవుని వాక్యాన్ని ఎవరైనా బోధించొచ్చు. కాని ఆ బోధకు వ్యతిరేకంగా బైబిల్లో మరే వచనము ఉండరాదన్నది గమనార్హం. కొన్ని వ్యతిరేకంగా ఉన్నట్లు అన్పిస్తాయోగాని వ్యతిరేకం కావని భావించండి. సందేహమున్నా, ప్రశ్నలున్నా అడిగి తెల్సుకొనేందుకు సంకోచించకండి. యేసే ప్రశ్నలు వేస్తున్నట్లు వ్రాయబడింది. ప్రశ్నించని వానికి జవాబు తెలియదు. జవాబు తెలియని వారు ఇంకొకరికి తెలుపలేరు. దేవున్ని ఎంతగా ఎరిగితే మన బ్రతుకులు అంతగా వెలుగుతాయన్నది నిజం. ఆ వెలుగే మనకో గుర్తింపునిస్తుంది. అందుకు తగిన సమస్తాన్ని సమకూర్చే దేవున్నే మనం కలిగియున్నాం. దేవుడు పౌలుతో 'హెబ్రీభాషలో' మాట్లాడారు. అందువల్ల దేవునిది హెబ్రీ భాషంటారు మరికొందరు. అది అవగాహనా రాహిత్యమే. పౌలు హెబ్రీయుడనని చెప్పుకున్నట్లు బైబిల్లో చూడగలం. కాబట్టే దేవుడు ఆయనతో 'హెబ్రీ'లో మాట్లాడారు. దేవుడేకాదుగాని మనమైనా సరే అంతేకదా! మళయాళీలతో తెలుగు మాట్లాడతామా? తెలుగు వారితో తమిళులు వారి భాషలో మాట్లాడతారా? అలా మాట్లాడితే ఒకరి పలుకు ఒకరికి అర్థమౌతుందా? అర్థంకాదు. మనం ఇతర రాష్ట్రాల, దేశాలవారితోను మాట్లాడేటప్పుడు మనం నేర్చుకున్న భాషలను బట్టి ఇరువురుకి అర్థమయ్యేట్లున్న భాషనే పలుకుతాం. అమెరికా వాళ్లతో హిందీ మాట్లాడితే ఏం ప్రయోజనం? కంఠశోష తప్ప! అత్యధికులు రకరకాల భాషలు నేర్చుకొంటూ మాట్లాడుతున్న దినాల్లో మనముండుట మనకెంతో మేలు. బైబిల్లో విషయాలను గూర్చి జరిగే ఎటువంటి వాదాలైనా మనకు మేలు చేయాలేగాని కీడు చేయరాదన్నది గమనార్హం.

భవిష్యత్తు ఎరిగిన దేవుడు ప్రపంచంలో 'లిపి' గల భాషల్లో అత్యధిక శాతం తన గ్రంథాన్ని తర్జుమా చేయించారు. అందుకెన్నో కష్టనష్టాలను ఎందరో ఎదుర్కొన్నారు. ఆ భాషలో గల గ్రంథాన్ని తోసిరాజని మొదట్లో వ్రాయబడిన భాషల్లో రాతలే చదవాలన్న వారు దేవుని ఇష్టాన్ని వ్యతిరేకించినట్లే. అట్టివారు తర్జుమాకై అనేక కష్టనష్టాలనోర్చి దేవుని సంకల్పాన్ని నెరవేర్చిన తర్జుమాదారులను తృణీకరించినట్లే సుమా!

దేవుని వాక్యము సుళువుగా గ్రహించాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. అడిగిన వారందరికి ఆయాత్మను అనుగ్రహిస్తానన్నది దేవుని వాగ్దానం. ఆ వాగ్దానాన్ని పొంది మీ జీవితాల్లో అనుభవించండి. దైవాత్మ మీ హృదయాల్లో నిండుతుండాలంటే మొదట మీ హృదయంలో వాక్యానికి చోటివ్వాలి. హృదయంలో కొంతైనా ఖాళీ ఉండాలి. పనికిమాలిన బోధలు నిండి ఉంటే హృదయంలో వాక్యానికిక చోటెక్కడ? ఆలోచించాలి. నిండిపోయిన డివిడిలో మరోటి పట్టదు. కనీసం రీరైడబుల్ డివిడీలానో లేక ఫార్మాట్ చేయగల 'చిప్' లానో మన హృదయాలుండాలి. అప్పుడే తప్పుడు బోధలు తుడిచివేయొచ్చు. వాక్యానుసార బోధలు నింపుకోవచ్చు.

ఇప్పటివరకు ఇలా బోధించేసాం! ఇంకేం మారుస్తాం? మార్చితే పరువుపోతుందన్న అహంకారాన్ని వీడండి. దేవుని వాక్యం యెడల తన్నుతాను తగ్గించుకున్న వారందరూ ధన్యులే. ఆశీర్వాదానికి అర్హులే. ఇది లేఖన సత్యం. అందులో మమ్మును ఉంచి తన వాక్యంలో దినదినాభివృద్ధి చేస్తూ విజయోత్సవంతో ఊరేగిస్తూ వాక్యపు సువాసన మా ద్వారాను వెదజల్లజేస్తున్న దేవునియెడల మేమెల్లప్పుడు కృతజ్ఞులమే. దేవునియెడల మేం నేర్చుకున్నదే 'క్రైస్తవనాడు' ద్వారా మీ అందరికీ చేరవేస్తున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**భాషలను బట్టి అతిశయింపక వాటిని ఇచ్చిన దేవునిబట్టి అతిశయించుట మేలు. ప్రపంచంలో బైబిలు తర్జుమాకాని లిపిగల భాషలున్నట్లు వింటుంటాం. ఆయా భాషల్లోను బైబిలు తర్జుమా అయ్యేట్లు మన ప్రార్థనాసహకారాలందాలి. అది దేవునికి ఇష్టమైన కార్యాము. అట్టి వారముగానే మనందరం ఉండాలన్నదే మా కోరిక. మనుష్యులకివ్వబడిన భాషల్లో ఓ భాషను దేవభాషగా మార్చేందుకు, అనేకులను ఒప్పించేందుకు ప్రయాసపడుట అనవసరం. దేవుడు పలికితే యేసు చెంతనున్న వారు ఉరిమిందను కున్నారని' బైబిల్లో వ్రాయబడింది గమనిచండి. ఉరుముది ఏ భాష? ఆ భాషకు అక్షరాలేంటి? దేవునికో భాష ఉందంటూ వృథా ప్రయాసపడువారు చెప్పాలి.**

**❑ బైబిలును బైబిలుగానే చదవండి.. గ్రహించండి... బోధించండి! ❑ తెలియని వాటిని ప్రశ్నించి అడిగి తెలుసుకోండి.. మీరు తెలుసుకున్నది తెలియని అనేకులను తెలపండి. ❑ మీకు బోధించిన వారెవరైనా.. లోకంలో వారెంతటివారైనా బైబిల్లోగల లేఖనాలకంటే గొప్ప వారుకారన్నది గుర్తించండి. ❑ ఎవరేం చెప్పినా వినండి.. లేఖనాల్లో వాటిని సరిచూడండి.**

**అట్టి వారికి దేవుడే తోడు. వారు 'లోకంలో' చిన్నవారైనా 'పరలోక కార్యాలు' చేయుటలో 'మిన్న' అయిన వారు. అందుక్కారణం... "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును (తండ్రి) , నీవు (తండ్రి) పంపిన యేసుక్రీస్తు (వాక్యము) ను 'ఎరుగుటయే' నిత్యజీవము అన్న యేసు మాటే. యేసుద్వారా పరలోక సంబంధ నిత్యజీవం పొందుచున్న వారికి ఇహ లోకంలో కొదువేంటి?**

2 తిమోతి 2:2 2 తిమోతి 2:15 2 పేతురు 3:16

విశాఖ వ్యాలి బైబిల్ కాలేజ్

క్రీస్తు సంఘం, సమతానగర్ - ఎం.ఐ.జి. -62,
పెదగంట్యాడ, గాజువాక -44

ఆహ్వానము

Visakha Valley Bible College

Church of Christ, Samatha Nagar, MIG - 62,
Opp. Park Pedagantyada, **Gajuwaka -44**

**Land P.No. 0891-2704422, Mobile : 98495 46828**

**ఒక క్రమమైన తీరిలో పరిశుద్ధ గ్రంథమును (బైబిల్) నేర్చుకోవాలని తలంచుచున్నారా? సత్యము (వాక్యము) నేర్చుకొని అదే వాక్యముతో జీవించాలని ప్రకటించాలని తలంచుచున్నారా? మీ జీవితం ప్రభువగు దేవుని కుమారుడైన యేసుక్రీస్తుకు అప్పగించుకోవాలని తలంచుచున్నారా?**

దేవుని వాక్యమును నేర్చుకొనుటకు - సత్యము నేర్చుకొనుటకు తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో విద్యా వంతులైన నేర్పుగల ఉపాధ్యాయ బృందముతో, డివిడి & బ్రాడ్‌బ్యాండ్ సిస్టమ్స్ ద్వారా మంచి ఆధునిక బోధనా వసతులతో స్థాపించబడిన కాలేజీ విశాఖ వ్యాలి బైబిల్ కాలేజీ మిమ్మును ఆహ్వానించుచున్నది.
మీకు మంచి నేర్పరులైన జాతీయ అంతర్జాతీయ ఉపాధ్యాయులతో తెలుగు మరియు ఇంగ్లీషు మీడియమ్‌లలో బైబిలు విద్యాబోధనా మరియు శిక్షణ అందజేసే ఈ కాలేజీ జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలతో స్థాపించబడి రెండు సంవత్సరాలకే బి.ఎ., మరియు ఎం.ఎ. కోర్సులను అందించుచున్నవి. ట్రైనింగ్ పూర్తయ్యేవరకు విద్యార్థి ఆధునిక వసతులతో కూడిన కాలేజీ బిల్డింగ్‌లో నివాసం మరియు ప్రతి నెల మంచి స్టైఫండ్ ఇవ్వబడును.

అడ్మిషన్లు జరుగుచున్నవి

మరిన్ని వివరాలకు
98495 46828

# విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజీ మొదటి గ్రాడ్యుయేషన్

14-4-2011న విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజీ మొదటి గ్రాడ్యుయేషన్ జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రత్యేక ఆహ్వానితులుగా గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్.ఎల్.ఎ. చింతలపూడి వెంకటరామయ్య , మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ 55వ వార్డు మెంబర్ తిప్పలనాగిరెడ్డి, 52వ వార్డు మెంబరు గంథం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులైన గంట్యాడ గురుమూర్తి, మరియు ఎస్.సి. & ఎస్.టి. సెల్ ఛైర్మన్ మర్రిపూడి పరదేశి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులుగా సహో॥ జాషువా గూటం (రేడియో & టి.వి. ప్రసంగీకులు) మరియు సహో॥ డేవిడ్ ఎమ్. చుక్కా (బైబిల్ అధ్యాపకులు, విశాఖపట్నం) విచ్చేసారు.

మొదటిగా డేవిడ్ ఎమ్. చుక్కా మాట్లాడుతూ సువార్తికులుగా పట్టాలును పొందుతున్న 16 మందిని అభినందించారు. ఈ లోకంలో సువార్తను మరింతగా బోధించడానికి సువార్తికుల అవసరత ఎంతో వుందన్నారు. పట్టాలను పొందిన వారిని కొన్ని రకాల హెచ్చరికలతో బలపరిచారు. రెండవ ముఖ్య ప్రసంగీకులుగా సహో॥ జాషువా గూటం మాట్లాడుతూ.. ఈ బైబిల్ స్కూల్ ద్వారా సహో॥ ఎమ్. సామ్యూల్ రాజు 2008 సం॥లో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో సువార్తను చాటింపజేయాలని సంకల్పించి ప్రారంభించారు. మొదటిలో ఒక సంవత్సరం వరకు పార్ట్‌టైమ్ స్కూల్ నడిపించబడింది. 2009 నుండి రెగ్యులర్ బైబిల్ కాలేజీగా రూపొందింది. అంతేగాక ఎమ్.ఎ. డిగ్రీను కూడా ఆఫరు చేయగా ప్రస్తుతం 12 మంది విద్యార్థులు తర్ఫీదు పొందుచున్నారు. ఈ బైబిల్ కాలేజీ భవిష్యత్తులో ఒక బైబిల్ విశ్వవిద్యాలయంగా రూపొందింపబడాలని ఆశిస్తున్నారు. మరియు






ఈ కాలేజిని యింతగా అభివృద్ధి పథంలో నడిపించిన డైరెక్టర్‌గారైన సహో॥ ఎమ్. సామ్యూల్ రాజ్, కాలేజీ డీన్ అయిన జాన్ డీన్, ప్రిన్సిపల్ ఎమ్. విజయ కుమార్, ఉపాధ్యాయులను మరియు ఉపాధ్యేతర సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే వెంకట రామయ్య, 55 కార్పోరేటర్ నాగిరెడ్డి చేతుల మీదుగా బిక్కవోలు చారిటబుల్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన నూతన వస్త్రములును పేదవారికి, విధవరాండ్రుకు అందజేసిరి.

ఈ అవార్డు ప్రధానోత్సవమునకు **Bear Valley Bible Institute of Denver** నుండి ఈ బైబిల్ స్కూల్ కో-ఆర్డినేటరైన **Jerry Bates** పట్టాలును గ్రాడ్యుయేట్స్‌కు అందజేసిరి. ఆలాగుననే స్థానిక ఎమెల్యే ద్వారా మెడల్స్ బహుకరించారు. కబితా గూటం, **Paula Bates** ద్వారా విద్యార్థులుకు ప్రత్యేక బహుమతులను అందించారు. వారి ద్వారా బెస్ట్ స్టూడెండ్ అవార్డును ఎమ్. పాల్ రాజ్‌కు, ప్రీచింగ్ అవార్డును డి.వి.ఎస్. ప్రకాశ్‌కు, సింగింగ్ అవార్డును డి. సురేష్‌కు, ఎవాంజిలిజమ్ అవార్డు వై.వి. సత్యానందంకు ఇచ్చారు.

ఈ కార్యక్రమమునకు విశాఖపట్నం క్రీస్తు సంఘ సువార్తికులు బ్రదర్ కవిత, శ్రీకాకుళం నుండి సహో॥ సద్గుణరావు మరియు అనేక జిల్లాల నుండి సువార్తికులు విచ్చేసి విజయవంతము గావించారు.

# యస్ఎమ్మెస్ ల వీరులు!



ఈ మధ్యకాలంలోనే ఎస్ఎమ్మెస్‌ల జాఢ్యం క్రైస్తవుల్లో కొందరికి బాగానే పట్టింది. ఆ ఎస్మెమ్మెస్‌ల సారాంశం వారి జీవితాల్లో కన్పడుతుందాయన్నది ప్రశ్నే.! వారి బ్రతుకుల్లో అట్టి ఆశీర్వాద జీవితం ఏకోశానా కన్పడుతుందో లేదో తెలియదు గాని ఎదుటి వారికి పంపుతుంటారు. అదీ పైసా ఖర్చులేకుండా ఐతేనే సుమండీ అంటూ ఎందరో తమ అభిప్రాయాలను నాతోపంచుకున్నారు. ఇంకొందరు ఎస్ఎమ్మెస్ వీరులైతే.. ఎస్ఎమ్మెస్‌ల ద్వారా సువార్త, పరిచర్యలు చేస్తున్నాం బ్రదర్ అంటుంటారని కూడా అనేకమంది విశ్వాసులే కాదు గాని ఎందరో కాపర్లే నాతో చెప్పారు.

ఎస్ఎమ్మెస్‌ల వల్ల సెల్‌ఫోన్లలో ఇన్‌బాక్సులు నిండిపోతున్నాయి. వాటిని డిలిట్ చేసుకోవడానికి అనవసరంగా సమయం వృధా అవుతుందని వాపోయేవారెందరో! కాబట్టి ప్రియులైన ఎస్ఎమ్మెస్ వీరుల్లారా మీరు చేస్తున్న ఎస్ఎమ్మెస్‌ల సేవ? ఇతరులకు బాధకలిగించేదిగా ఉండకుండేట్లు జాగ్రత్త పడండి. మీరు పంపే వాటి సారాంశం మీ జీవితాల్లో నెరవేర్చుకొనేందుకు  ముందు ప్రయత్నించి, ఫలించిన తర్వాత ఇంకొకరికి పంపండి.

ఇతరుల సమయాన్ని అనవసరంగా వృథాపరచకండి. అది మీకు ఎంతమాత్రం మేలు చేయదు. అవసరమనుకున్నవి ఫోన్ చేసి తెలపండి. దానికి ఖర్చు ఇప్పుడు పైసల్లోనే ఉంది. పైసలకూ కక్కుర్తి పడకండి. దేవుని పిల్లలమైన మనం ఒకరితో ఒకరు సంభాషించుట మనకు ఆశీర్వాదం. ఆ మాటలు దేవుడే చెవియొగ్గి వింటారని బైబిల్లో వ్రాయబడింది. ఎస్ఎమ్మెస్‌లు పంపుట తప్పని నా అభిప్రాయం కాదు. మాట్లాడేందుకు వీల్లేని సమయాల్లోనే ఎస్ఎమ్మెస్‌లు పంపాలి. ఉచితంగదాయని పంపి.... ఏదో గొప్ప సేవ చేసేస్తున్నామనుకున్నవారందరూ బైబిల్లో గల దేవుని మాటలు అర్థంగాని వారే! ఇక వారేం సేవ చేయగలరు! పనికిమాలిన ప్రాచుర్యం కొరకు సులువుగా అందరిని ఆకట్టుకోవచ్చున్న భ్రమలోనున్న వారేనన్నది అత్యధిక కాపర్లమాట. ఎస్ఎమ్మెస్ వీరులూ కాస్త ఆలోచించండి!

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | పొరుగువాడెవరు?

నిన్ను వలె నీ పొరుగువాడిని ప్రేమిస్తే దైవాజ్ఞలన్నీ నెరవేర్చినట్టేనట. ఎటొచ్చీ చిక్కంతా 'పొరుగువాడు' అనేమాటకు నిర్వచనం. ఎవరు పొరుగువాడు? ఇరుగుపొరుగా? నా బంధువా? మిత్రుడా? నా కులస్తుడా! నా మతస్తుడా? మా పూరివాడా? మా పార్టీవాడా? మా తెలుగువాడా? మా భారతీయుడా?

పొరుగువాడంటే ఎవడని ప్రశ్నించిన ఒక పండితునికి యేసుక్రీస్తు చెప్పిన జవాబు చదవండి. పామరులకు కూడా అర్థమవాలని ఏది చెప్పినా చిన్న కథలుగా చెప్పేవాడాయన. ఒక ఊరి నుండి మరొక ఊరికి వెళ్తున్న యాత్రికుణ్ణి దొంగలు దారుణంగా కొట్టి, ఉన్నదంతా నిలుపుదోపిడీ చేసి వాడిని దారి పక్కన పడేసి వెళ్ళారు. అతడు కొనప్రాణంతో మూలుగుతున్నాడు. తెల్లవారింది. ఒక పెద్ద గురువు అటు వెళ్తూ, ఆమూలుగు విని, తొలగివెళ్ళిపోయాడు. మరొక మతగురువు కూడా అలాగే వెళ్ళిపోయాడు. ఎవరి పనులు వాళ్ళవి. మత గురువులు కదా, దేవుడి పనులతో సతమతమవుతూ ఉంటారు. దెబ్బతిన్న యాత్రికుడికి సాయం చేయాలంటే దేవుడి పనులు ఆగిపోవూ.

ఆ త్రోవను వెళ్ళిన మూడవ వ్యక్తి ఒక సామాన్యుడు. తన వాహనం దిగి దెబ్బలు తిన్నవాడి గాయాలకు దగ్గరున్న నూనెరాసి, కట్లుకట్టి తనతో ఎక్కించుకుని దగ్గర ఊళ్ళోని ఒక సత్రానికి తీసుకువెళ్ళాడు. సత్రం యజమానికి కాస్త డబ్బులిచ్చి, అతడిని చూసుకోమని, డబ్బుగాని తక్కువైతే తిరిగి వచ్చేటపుడు ఇస్తానని చెప్పి వెళ్ళాడు. ఈ కథ చెప్పిన యేసుక్రీస్తు ఆపండితుడిని "ఈ ముగ్గురిలో యాత్రికుడి పొరుగువాడెవడో నువ్వే చెప్పు" అన్నాడట. జవాబు మనకు తెల్సిందే.

నిన్ను నీవెలా ప్రేమించుకుంటావో నీ పొరుగువాడిని కూడా అలా ప్రేమించు నేస్తం. అప్పుడు ప్రపంచం శాంతి బాటలో పయనిస్తుంది. యుద్ధాలు రక్తపాతాలు ఉండవు. అసూయద్వేషాలు రావు. కృత్రిమత్వం, కుటిలత్వం పోతాయి. ఇలాంటి ప్రేమతత్వాన్ని ప్రభోదించిన యేసు సంపూర్ణ జీవిత చరిత్ర, ఆయన బోధలపై ఆయన శిష్యులు, సమకాలీనులు, విమర్శకులు చేసిన వ్యాఖ్యానాలు ఉన్న 241 పేజీల పుస్తకం పేరు "ప్రేమ, సంతోషం, సమాధానం" మాకు రాస్తే ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

—— ఇదీ అడ్రసు ——

*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార, విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ఎవరైనా మీ బైబిలు లో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి. అంతేగాని మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట భ్రష్టత్వానికి పరాకాష్ట!

మన కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆయా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లున్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలా ఆలోచించండి! బైబిల్లో తప్పులున్నాయంటే వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. బైబిల్లో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచమెందుకు? బైబిలు చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. క్రైస్తవనాడు పాఠకులు అలా కారాదనే మా ఆకాంక్ష. అందుకోసమే బైబిల్లో గల అనేక సంగతులను వివరించుటకై క్రైస్తవనాడు మొదట్నుంచీ బహు సంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు క్రైస్తవనాడు వెళ్తుంది. 'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి' అని యేసుక్రీస్తువారే అభయమిచ్చారు. బైబిలు చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము'.

## శరీరధారులు దేవుడు కాలేరు!

మన ప్రభువైన యేసుక్రీస్తు కూడా శరీరధారే

చదవండి! చదివించండి!! నిజానిజాలు గ్రహించండి!!!

**బైబిల్ ప్రామాణికంగా బ్రదర్ వైకెయార్**

**విశ్లేషనాత్మక రచన తదుపరి సంచికల్లో..**



విధేయులుగా ఉంటే దేవుని గొప్ప కార్యాలు మీ జీవితాల్లో తప్పక చూడగలరు. మీ విశ్వాసం ఆవగింజంత ఉంటే చాలన్నది దేవుని మాట. - బ్రదర్.రత్నకుమార్ (గుంటూరు)

సేవకులను, విశ్వాసులను 'లోకంలో' పెంచి,
'దేవుని' లో త్రుంచేవాడే సాతాను.
- బ్రదర్ పి.యస్. సింగ్ (అడ్వకేట్), భీమిలి




బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?! 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'



# యేసును నమ్మండి – లోకాచారాలను కాదు

-వైకెయార్

## ★ గర్విష్ఠులనైనను త్రోవ విడిచి అబద్ధములతట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టక యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు.



లోకంలో మనం అనేకమంది గర్విష్ఠులను చూస్తుంటాం. అలాగే నిజదేవున్నెరిగిన తర్వాత కూడా కొందరు గర్విష్ఠులుగా మనకు అక్కడక్కడ కన్పడొచ్చు. దానిక్కారణం వారు దేవుని ప్రేమను ఎరుగకపోవుటయేనని గ్రహించుకోవాలి. ఎందుకంటే వారు దేన్ని బట్టి గర్విస్తుంటారో దాన్ని వారికి దేవుడే తన కృపచొప్పున ఇచ్చారన్నది మరచినవారు. ఆయా ఆధిక్యతలనుబట్టి గర్విస్తారేగాని వాటిని తమకు దేవుడెందుకు ఇచ్చారో గమనించుకోరు. నాశనానికి ముందు గర్వం నడుస్తుందన్న దేవుని వాక్యం అట్టి వారి యెడల తప్పక నెరవేర్తుంది. తద్వారా తర్వాతి దినాల్లో వారు అన్ని విధాలా లోకంలో నశించుట చూడగలం. లేఖనాలు బయల్పరచు సంగతులను బట్టి తమ జీవితాలను మలచుకొనువారందరు ధన్యులే!

పై వాక్యంలో చెప్పబడిన విధంగా గర్విష్ఠులు క్రైస్తవుల్లోవున్నా, ఇతరుల్లోనున్నా మనం వారిని లక్ష్యపెట్టక దేవునిలో మనం జీవించగలగాలి. వారి యొద్ద ఏదోఒకటి పొందొచ్చని భావిస్తూ వారి కనుసన్నలలో బ్రతుకుతూ వారినే లక్ష్యపెట్టువారు తమ జీవితాల్లో అన్నీ పోగొట్టుకొనుట ఖాయం. మనకేమి ఉన్నా, లేకున్నా దేవుడున్నాడని తెల్సుకున్నవారే ధన్యులు. అట్టివారు మాత్రమే గర్విష్ఠులను లెక్కచేయరు. అలాగే క్రైస్తవుల్లో అనేకులు మార్గము విడిచి 'అబద్ధములను' ఆశ్రయిస్తుంటారు. అట్టివారిని లక్ష్యపెట్టక్కర్లే! అబద్ధములు అనగా... లోకాచారములు, వాటి మహిమలు, దైవ వ్యతిరేక కార్యములు మొదలగునవి. వాటిని చేస్తూ వాటి వలన ఆశీర్వదింపబడతామని గుడ్డిగా నమ్మేవారు ఈ మధ్య క్రైస్తవుల్లో ఎక్కువగుట కడుశోచనీయం.

**క్రైస్తవుల్లో అనేకులు వాస్తులు, రత్నఉంగరాలు, పొడులతో కూడిన ఉంగరాలు, జాతకాలు, సమయాలు పాటిస్తున్నారు. తమ వాహనాలకు, ఇతరములైన వాటికి లక్కీనెంబర్లంటూ వేసుకొనుట కూడా చూస్తుంటాం.** ఇవన్నీ దేవునిలో భ్రష్టత్వానికి చిహ్నాలు. అట్టి వాటిని అనుసరించేవారు క్రీస్తుని అనుసరించామని ఇతరులకు ఏలాగు చెప్పగలరన్నదే మిలియన్ డాలర్ ప్రశ్న. అట్టి వారు దేవునిలో భ్రష్టులే. ఇది ఎందరో భక్తిపరులైన క్రైస్తవుల హృదయవేదన! వాక్యానుసారం దేవున్నెరిగిన వారు లోకాశలలో పడరు. లోకం వారి పాదాలచెంతకు వస్తుంది. ఎందుకంటే వారు తామెరిగిన దేవుని గూర్చి ఎరుగని ఇతరులకు ప్రకటిస్తుంటారు కాబట్టి.అట్టి వారిని గురించి సువార్త చేయుపాదములెంతో సుందరములైనవని దేవుడే తన గ్రంథంలో వ్రాయించారు. సువార్త చేస్తూ జీవించువారు గర్విష్ఠులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారిని ఖాతరు చెయ్యరు. వారెంతసేపూ లక్ష్యపెట్టేది.... దేవుడప్పగించిన పని (సువార్త) అన్న 'గురి'నే! ఆ గురివైపుకే తమ బ్రతుకుకాలమంతా పరుగెడుతుంటారు. నడువరుసుమా! నడిచేవారు గురినెప్పుడు చేరుతారో చెప్పలేం. గురి యొద్దకు పరుగెట్టినవారే దేవునికిష్టులు, వారే వాక్యాన్ని తమ బ్రతుకుల్లో అన్వర్తించుకున్నవారు. అందుకే వారు గర్విష్ఠులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టరు. అందుకు కారణం తాము వాక్యానుసార జీవితాన్ని కలిగియుండుటయే. ప్రియులారా మీరెలా ఉన్నారు? ఓ సారి పరీక్షించుకోండి!!

వాస్తులు పాటించుట, నవరత్న ఉంగరాలు ధరించుట, జ్యోతిష్యాలు, ముహూర్తాలు, పనికిమాలిన దర్శనాలు, వస్తువులకు, వాహనాలకు 7, 9 మొదలగు అంకెలను వాడుతూ వాటిని అదృష్టం తెచ్చేవాటిగా భ్రమించరాదు. వాటిని పాటించే క్రైస్తవులు క్రీస్తును ఇతరులకు ప్రకటించుట అసాధ్యం. ఎందుకనగా ఇతరులలో అనేకులు ఆయా నమ్మకాలు కలిగివున్నవారిగా ఉండుట మనం చూస్తున్నాం. ఆచారాలు పాటించే క్రైస్తవులు క్రీస్తును గూర్చి వారికి చెబితే వారెలా నమ్ముతారు? మీరు ఆయా ఆచారాలు పాటించుట వల్లే ఈ లోకంలో ధనవంతులుగా చలామణి అవుతున్నారే గాని క్రీస్తు వలన కాదు అని వారు వాదిస్తే ఏం చెబుతారు? కాబట్టి ఇకపైనైనా క్రీస్తును ప్రకటించువారుగా మాత్రమే ఉండాలని ఆశిస్తున్నాం. లేఖనాలకు భిన్నంగా ప్రవర్తిస్తూ దైవోగ్రత తెచ్చుకోకూడదని ఆయా ఆచారాలను పాటిస్తూ క్రైస్తవులు అనిపించుకుంటున్న వారికి తెలియజేస్తున్నా!

మనలో కూడా అట్టి ఆచారాలను పాటించువారు ఉంటారా అన్న అనుమానం పాఠకులలో కొందరికి ఉండొచ్చు. అట్టి వారు ఉన్నారని తెలియజేయుటకు ఆచారాలు పాటించువారి ఫోటోలతో సహా ప్రచురిస్తూ వివరిస్తాం. రాబోవు క్రైస్తవనాడు పేపర్లను మిస్‌కాకండి!




విజయనగరం

# స్త్రీల రిట్రీట్

స్థానిక సిమ్స్ బాప్టిస్ట్ చర్చిలో 'సంఘమిత్ర' అర్.ఎస్. జాన్ పర్యవేక్షణలో 'స్త్రీల రిట్రీట్' ఘనంగా జరిగింది. ముఖ్య ప్రసంగీకులుగా ఇండియా బాప్టిస్ట్ స్త్రీల యూనియన్ అధ్యక్షులు శ్రీమతి వివేకా బ్లెసింగ్‌టన్, ముఖ్య అతిథిగా శ్రీమతి కె. జెస్సీ శ్రీనివాసరావు విచ్చేశారు. కన్వీనర్‌గా శ్రీమతి ఆశాజాన్ సమర్థవంతంగా ఏర్పాట్లను చేసారు. పరిసర జిల్లాలనుంచి అనేకమంది స్త్రీలు పాల్గొన్నారు. చర్చి, పరిసర ప్రాంగణమంతా స్త్రీలతో నిండిపోయింది. ఎండను కూడా లెక్కచేయక స్త్రీలు పాల్గొన్న విధానం ఎందరో పురుష విశ్వాసులను పురిగొల్పాలి. సభల్లో ఈ మధ్యకాలంలో పురుష విశ్వాసులు, కాపర్ల సంఖ్య చాలా పరిమితంగానే ఉంటుంది. కానీ ఈ సభలో స్త్రీలు మాత్రం అనూహ్యంగా పాల్గొని తమకున్న దేవాసక్తిని కనబర్చారు. అందుకు సమస్తాన్ని సమకూర్చిన 'సంఘమిత్ర' ఆర్.ఎస్. జాన్, శ్రీమతి ఆశాజాన్ దంపతులను, సంఘపెద్ద ఎమ్.ఎ. నాయుడు తదితరులను అందరూ అభినందించారు.




## టిప్స్

✻ స్నానాల గదిలోని సిరామిక్ పలకలను మైనంలో రుద్ది కాసేపయ్యాక నీళ్లతో కడిగితే శుభ్రపడతాయి.

✻ గోడలపై పడ్డ పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే పాలలో ముంచిన శుభ్రమైన వస్త్రంతో తుడిస్తే సరి.

✻ అరటి, బంగాళదుంప ముక్కల మీద ఉప్పునీళ్లు చల్లి పావుగంటయ్యాక వేపుడు చేస్తే... ముక్కలు బాగా వేగుతాయి.

సవరణ : ఏప్రిల్ 16-30 సంచికలో సాంకేతిక కారణాలవల్ల సంపుటి 5కి బదులు 6 అని వచ్చింది. జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాం. పాఠకులు గమనించాలని మనవి చేస్తున్నాం. -ఎడిటర్




## సమాజసేవలో సత్యసాయి

అనితర సాధ్యమైన సేవలతో రాష్ట్రంలో ఆధ్యాత్మిక వేత్తలందరిలోకి అగ్రగణ్యులైయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో గల ప్రజలకు సేవయొక్క పరమార్థాన్ని రుచి చూపించారు. విద్యాలయాలు, వైద్యాలయాలు, త్రాగునీటి పథకాలతో రాష్ట్రప్రజల మనస్సులను ఆనందంతో పులకరింపజేసారు. మతబేధం లేని ఆధ్యాత్మికతను పాటించారు. ప్రతీయేటా 'క్రిస్మస్' ను తన ఆధ్వర్యంలో ఘనంగా భక్తి ప్రపత్తులతో జరిపేవారు. ప్రేమ తత్వాన్ని అలవర్చుకోమన్న సందేశాన్ని ప్రపంచానికి మరోసారి తెలియజేయుటలో సఫలీకృతులయ్యారు. ఆయన ఇప్పుడు లేరు. సమాధి చేయబడ్డారు. పుట్టపర్తిపై ఎన్నో అనుమానాలున్నాయి. అవన్నీ కాలగర్భంలో కలిసిపోయాయి! ఇకపై ట్రస్ట్ పెద్దలు ఆయన ఆశయాలను ఏ మేరకు నిర్వర్తిస్తారోనన్న ఆసక్తితో సత్యసాయిని అభిమానించే వారందరూ ఎదురుచూస్తున్నారు. సమాధానం కాలమే చెప్పాలి.

## ప్రపంచానికి ఊరట బిన్ లాడెన్ హతం!

ఒసామా బిన్ లాడెన్ మతమయ్యాడన్న మాట ప్రపంచ వ్యాప్తంగానున్న అత్యధికుల్లో ఆనందాన్ని నింపింది. 'కత్తిపట్టు కున్నవాడు కత్తితోనే పోతాడన్నది' ప్రభువైన యేసు పలికింది. అది దేవుని మాట. అందుకు ఎవరూ అతీతులు కారు. ఇప్పటికే ఎందరో అలానే 'పోయారు'. మేలుతోనే కీడును జయించాలి' ఇది దేవుని మాట. ఇలాంటి విజయాలు తెచ్చే కీర్తి అజరామరం. ఇది ఇప్పటి తరమే కాదుగాని రాబోవు తరానికి మార్గదర్శకం. అప్పుడు ఎవరూ ఎక్కడా 'లాడెన్'లా పెరగరు. ప్రపంచానికి కీడుగా మారరు.

## రికార్డు మెజార్టీలతో 'వైయస్సార్ కాంగ్రెస్' విజయం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన తర్వాత వచ్చిన తొలి ఉప ఎన్నికల్లోనే పార్టీని అనూహ్యంగా విజయపథంలో నడిపించారు జగన్. రాబోవు రోజుల్లో రాజకీయ సమీకరణాలు ఏ విధంగా మారనున్నాయో చూడాల్సిందే!

## దేవుని వాక్యాన్ని మనింటికొచ్చి సులువుగా తెలిపే 'క్రైస్తవనాడు'


ఎన్. మాణిక్యం, లావణ్య దంపతులు

***మెదక్ జిల్లా :*** క్రైస్తవనాడు పాఠకులందరికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో వందనములు తెలియజేసుకుంటున్నాను. నా పేరు మాణిక్యం. నేను ఒక అన్యకుటుంబములో పుట్టాను. దేవుని గురించి మచ్చుకైనా తెలియదు. నా చిన్నప్పుడు మా ఊరిలో "కరుణామయుడు" అనే సినిమాను వేశారు. అందులో క్రీస్తుని సిలువ వేసిన సంఘటనను చూచి నా కంట కన్నీరు కారింది. మనం చేసిన తప్పులకి ఆయన్ను సిలువ వేశారని క్రైస్తవులు చెప్పుట వింటిని. ఇదెక్కడి న్యాయం అని అనిపించింది. అప్పటినుండి యేసుక్రీస్తుని గూర్చి తెలుసుకోవడానికి ఆరాట పడేవాడను. ఎన్నో మీటింగ్స్ కి వెళ్ళాను, ఎన్నో ప్రసంగాలు విన్నాను, ఎంతో మందిని వాక్యం గురించి అడిగి తెలుసుకున్నాను. శ్రీ పి.డి. సుందరరావు గారి ప్రసంగం ద్వారా సకల శాస్త్రాలను అధిగమించిది 'బైబిల్' అని, ప్రపంచంలో ఏ పుస్తకమూ బైబిలుకు సరితూగదని తెలుసుకున్నాను. క్రీస్తుని పుర్తిగా విశ్వసించడం మొదలుపెట్టాను. 2010 జనవరి 1వ తేదీన బ్రదర్ ఎ. ప్రేమ్‌కుమార్ గారి ద్వారా బాప్తిస్మము తీసుకున్నాను. నాకు ఎంతో సంతోషం కలిగింది. కాని మా కుటుంబం నా నిర్ణయాన్ని అంగీకరించలేదు. నువ్వు బాప్తిస్మం తీసుకుంటే నీకు పెళ్ళి సంబంధాలు ఎలా వస్తాయని తిట్టేవారు. కాని నేను బాధపడక దేవుని మీదే భారం వేసాను. దేవుని కృపతో 2010 నవంబర్ 24వ తేదీన లావణ్య అనే అమ్మాయితో ఎంతో గొప్పగా నా వివాహాన్ని ప్రభువే జరిపించారని సంతోషిస్తున్నా. అందుకు దేవునికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

**వివాహం అన్ని విషయములలో ఘనమైనది అన్న దేవుని మాట నా జీవితంలో కూడా నెరవేరింది.**

ఎంతో వినమ్రత గల అమ్మాయిని దేవుడు నాకు జతపర్చారు. మా కుటుంబం దేవున్ని ఇంకా అంగీకరించలేదన్నది నాకు బాధగా అన్పిస్తుంది. కాబట్టి మా కుటుంబం అంతా యేసుక్రీస్తుని అంగీకరించేటట్లు మీ ప్రార్థనల్లో జ్ఞాపకం చేసుకోమని కోరుకుంటున్నాను. అలాగే దంపతులమైన మా గురించి కూడా దేవుని పనిలో మరింత పాలివారమయ్యేట్లు కూడా ప్రార్థించగలరు. మొన్నటి వరకు దేవున్ని తెలుసుకోవటానికి ఎక్కడికో వెళ్ళేవాడిని. కాని దేవుని ఉచిత కృపచేత ఇప్పుడు మా ఇంటికే "క్రైస్తవనాడు" పత్రికద్వారా వాక్యం వస్తుందని చెప్పుటకు సంతోషిస్తున్నాను. ఆత్మీయంగా బలపడుటకు అవసరమైన సత్యవాక్యాన్ని "క్రైస్తవనాడు" పత్రిక ద్వారా అందిస్తున్న ఎడిటర్ గారికి నా కృతజ్ఞతలు. దేవుడు 'క్రైస్తవనాడు' పత్రికను ఇంకా అభివృద్ధి పరిచి, ఆశీర్వదించాలని కోరుతూ దేవుని ప్రార్థిస్తున్నాము. క్రైస్తవనాడు పాఠకులకొరకును ప్రార్థిస్తున్నామని సంతోషంగా తెలియజేస్తున్నాము. మా పట్ల దేవుడు చేసిన మేలులను బట్టి మరోసారి దేవునికి కృతజ్ఞతాస్తుతులు తెలియజేసుకుంటున్న... *- ఎన్. మాణిక్యం*

## 'బొంకూరి' బొంకులు?

డా. బొంకూరి జాన్ (హైద్రాబాద్) వ్రాసిన 'దేవుడు ఎవరు?' తదితర పుస్తకాల్లో



కొన్ని వివరణలు బైబిలుకు భిన్నంగా ఉన్నాయన్నది అనేకుల ఆరోపణ.

అందు నిజమెంత?

*రాబోవు సంచికల్లో వివరణలిస్తాం...*

*చదవండి.. చదివించండి...*

### లోకోక్తులు

❁ అనంతములైన రెండు కాలాల మధ్య తళుక్కున మెరిసే కాంతి కిరణమే జీవితం -కార్లయిల్

❁ ఉత్తమమైన విద్య అంటే సమాచారాన్ని అందించడం కాదు. పరిసరాలకు అను గుణంగా జీవించేలా చేయటం.
-రవీంద్రనాథ్ ఠాగూర్

## నమ్మాలి మీరు..! చావైతే మేలు! అంటే...

**యే**సు శిష్యులు ఎందర్నో బ్రతికించిన వారే అయినా సరే వారు మరణించేటప్పుడు మరిన్ని సంవత్సరాలు బ్రతకాలని ఆశించలేదు... ప్రార్థించనూలేదన్నది బైబిల్ సాక్ష్యం. చావైతే లాభం అని వారు అనుకున్నారు. కాబట్టే దేవుడు వారినలాగే ఆశీర్వదించారు. వారి చావు మనకెంతో లాభాన్ని చేకూర్చింది. వారు చనిపోయినా వారు దేవునికొరకు చేసినవి, వ్రాసినవి మనకెంతో మేలు చేస్తున్నాయి. తరతరాలకు అవి మేలునే కల్గిస్తాయి. వారి చావుతో దేవుని చెంతకు వెళ్తామన్న భరోసాను వారు కలిగి ఉన్నారు. అందుకే వారికి చావు లాభంగా కన్పడింది. వారు చావాలి. వారిచే జరిగించబడిన దేవునిసేవకు చావు లేదు. ఆ సేవ దేవుని నమ్మిన వారందరికి మేలు చేయాలి. ఆహా! ఎంత గొప్ప కోరిక వారు కల్గి దేవుని సేవ చేసారో కదా! అందుకే వారి పేర్లను పలుకకుండా బైబిలు ద్వారా తండ్రియైన దేవునిని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని ఎవరూ ప్రకటించలేరు. ఇంతకన్నా వారికి ఆశీర్వాదమేముంటుంది? ఆలోచించాలి!

**ఆచరించాలి మరి..!**

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**Sahithi Jewellers**

BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

తూర్పుగోదావరి కాకినాడలో..

# సిల్వర్‌జూబ్లీ మహోత్సవములు

క్రైస్తవనాడు ప్రతినిధి

రెవ.డా. విలియమ్స్ నాయకత్వంలో మొదలైన పరిచర్యకు 25 యేండ్లు నిండాయి. ఆ సందర్భంగా చేసే 'సిల్వర్ జూబ్లీ' వేడుకను సువార్త సభలుగా జరిపారు. వేదికగా కాకినాడలో విలియమ్స్ విద్యానంస్థలున్న స్థలాన్నే వాడుకున్నారు. ఈ వేడుకలకు ప్రముఖ క్రైస్తవనాయకులు కొమనాపల్లి ప్రతాప్ సిన్హా (రాజమండ్రి), నక్కా కృపారావు (విశాఖ)పాల్గొని మొదటిరోజున గ్రీటింగ్స్, వాక్యమందించారు.




రెవ. స్టీఫెన్ ఆనంద్

ఆహ్వానించబడిన వారిలో నాసా సంస్థ (తుని) అధినేత డా.సి.హెచ్. ప్రేమదాస్ తదితరులున్నారు. ఏర్పాట్లను రెవ. స్టీఫెన్ ఆనంద్ పర్యవేక్షించారు. ఈయన రెవ.డా. విలియమ్స్ కుమారులు. రెవ.డా. విలియమ్స్ బాప్తిస్మాలపై ఎక్కువ దృష్టిపెడుతూ సేవలో బలంగా ముందుకెళ్తుం టారని పాల్గొన్న కాపర్లు చెప్పారు. అలాగే ఆయన ఇప్పటికే సుమారు 2500 లకు పైగా సేవకులకు తర్ఫీదు ఇచ్చారని తెలిపారు. ఆయన వద్ద తర్ఫీదు పొందిన కావర్లు రాష్ట్రవ్యాప్తంగా సేవలో వాడబడుతున్నారని చెబుతున్నారు.





రెవ.డా. విలియమ్స్ రాబోవు రోజుల్లో సేవను మరింత విస్తరిస్తూ తమ సంస్థద్వారా నడపబడుతున్న విద్యాలయాలద్వారా అనేకులను విద్యావంతులనుగా తీర్చిదిద్దాలన్న ఆశయాన్ని కలిగున్నారు. సభలు ప్రారంభానికి ముందు విపరీతంగా వేసిన గాలులతో షామియానాలు పడిపోతాయా అన్పించాయి. వేదిక యొద్ద రెవ. డా. విలియమ్స్, పాల్గొన పరిసర ప్రాంత కాపర్లు, సంస్థలో చదువుకుంటున్న వారు, పరిచర్యలో వాడబడుతూ పాటలు పాడిన యవనస్థులు వారితోబాటు క్రైస్తవనాడు ప్రతినిధులు ఏకంగా కూడి ప్రార్థించారు. ఆశ్చర్యకరంగా గాలులు అదుపులోకి వచ్చాయి. అందుకు అందరూ దేవుని స్తుతించారు. ప్రత్యక్షసాక్షులుగా విశాఖనుండి వచ్చిన రెవ.డా. నక్కా కృపారావు, రాజమండ్రి నుంచి వచ్చిన రెవ.డా. కొమనాపల్లి ప్రతాప్‌సిన్హాలు ఉన్నారు. ఈ వేదికపై 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై. కనకరాజును రెవ.డా. విలియమ్స్ సముచిత రీతిన సత్కరించారు. 'క్రైస్తవనాడు'ను రెవ.డా. విలియమ్స్ అభినందించారు. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ కనకరాజు గ్రీటింగ్స్ చెప్పారు. గత పాతికేళ్లగా రెవ. డా. విలియమ్స్ ఆధ్వర్యంలో కాకినాడ ప్రాంతంలో సువార్త జరుగుటయేగాక అనేక మందిని క్రీస్తు కొరకు తయారు చేయుట ఎన్నదగినదని, అలాగే అనేకమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు ఆయన చేస్తున్న కృషికి దేవుని ఆశీర్వాదాలు ఉండాలని తాను ఆశిస్తున్నానని బ్రదర్ 'క్రైస్తవనాడు' కనకరాజు చెప్పారు. 'క్రైస్తవనాడు' యెడల రెవ.డా. విలియమ్స్ మరియు ఆయన కుమారుడైన స్టీఫెన్ ఆనంద్‌లు కనబర్చిన ఆదరణ గుర్తుంచు కోదగినదని ఎడిటర్ అన్నారు.





గ్రీటింగ్స్ చెబుతున్న క్రైస్తవనాడు ఎడిటర్



- ✻ ప్రభువా! నీవు కావాలి - నా గృహానికి రావాలి - నా సమస్యలు పోవాలి అని ప్రతి రోజు ప్రార్థించు - ఆనందించు.
- ✻ దేవునిలో నిత్యము చేయుము సహవాసము - నీ బ్రతుకు కాదెన్నడు వనవాసము.
- ✻ భయమునొంది చేయకు మరి పాపము - అది నీ జీవితానికి తెస్తుంది శాపము మరియు లోపము.
- ✻ దేవునికి ప్రతి రోజు వేయాలి ప్రార్థన అనే ధూపము - అది నీ జీవితాన్ని వెలిగించే దీపము. (ప్రార్థన లేకపోతే బ్రతుకు చీకటిగా మారును).
- ✻ యేసు వైపు మార్చు నీ దిశ - మరి పొందుతావు చెప్పలేని దశ.
- ✻ మన ప్రవర్తన ఇతరులను వెలిగించే జ్యోతుల వలె ఉండాలి - పాడుచేసే కోతులు వలె కాదు.
- ✻ ఓ మానవా! ముందున్నది అగ్ని గుండము - తప్పించుకో ఆ మహాగండం - తప్పించుకోవాలంటే పెట్టాలి యేసుకి దండము.
- ✻ ఓ క్రైస్తవుడా! వెయ్యకురా ఖైనీ - అయిపోతావు ఖూనీ - వినకపోతే చేస్తుంది దాని పని.
- ✻ నీ జ్ఞానము నీకు హాని - దేవుని జ్ఞానము నీకు పానీ.
- ✻ దేవుడు మహిమా స్వరూపి - దుష్టుడు మహిమలేని కురూపి.
- ✻ సువార్త చేయుటకు ఒప్పుకో అంటాడు దేవుడు - చేయకుండా తప్పుకో అంటాడు దుష్టుడు.
- ✻ ఓ మానవ పురుగు - తీయు దేవుని వైపు పరుగు - అది నీ జీవితానికి మరుగు - నీకు అన్నిటిలో జయము జరుగు.
- ✻ దేవుడు నిజరక్షకుడు - దుష్టుడు నిజమాంత్రికుడు.

పాస్టర్ డి. సోలోమోన్ రాజు (విశాఖ)

# నీకూ తోడై ఉంటాడు...

అని నమ్మిస్తుంటారు.!



అబ్రహామును దీవించిన దేవుడు నిన్ను దీవిస్తాడు.. హిజ్కియాను బాగుచేసి ఆయుస్సును పెంచిన దేవుడు నీకు అలాగే చేస్తాడు. వారికి తోడైయున్న దేవుడు నీకూ తోడై ఉంటాడు... ఇలా అనేక మందిని గూర్చి బైబిల్లో వ్రాయబడి ఉన్న వాటిని ఎత్తి చెబుతూ విశ్వాసులను మభ్యపెడుతున్న బోధకులు ఎక్కువగానే కన్పడుతున్నారు. మభ్యపెడుతున్నారని ఎందుకు అన్నానంటే... విశ్వాసులకు అలాంటి బోధలతో ధైర్యపరచుట, సంతోషింపజేయుట మంచిదే కాని అంతకు ముందే ఆయా సేవకులు దేవునియెడల జీవించిన విధానాన్ని మరియు దేవుని కొరకు వారు చేసిన కార్యాలను తెలియజేయాలి. వారందరూ అలా చేసారు కాబట్టే దేవుడు వారిని అనేక రకాలుగా ఆశీర్వదించారని ఖండితంగా చెప్పాలి. లేకుంటే దేవుని కోసం ఏ కార్యాలు చేయని వారిని దేవుడు ఆశీర్వదించరని అందరు గుర్తించుట మేలు. ఏమీ చేయనివారిని ఆశీర్వదించుకుంటూ పోతుంటే ప్రపంచవ్యాప్తంగా బద్ధకస్తులను తయారుచేసిన ఫాక్టరీని దేవుడు పెట్టినట్టే. 'బద్ధకస్తులు దరిద్రులగును' అని బైబిలు నిర్ద్వంధంగా చెబుతుంది. దేవునిని బద్ధకస్తులను తయారుచేసే కర్మాగారానికి అధినేతగా మీ తప్పుడు బోధలవలన చేయకండి.

## క్రైస్తవనాడు వివరణ!

క్రైస్తవనాడు పేపర్లో గతంలో పాస్టర్ మధుసూదన్ (గజపతినగరం)పై ఆర్టికల్ వచ్చింది. తరుపరి దినాల్లో పాస్టర్ సూధుసూదన్‌పై అసంబద్ధ కథనాన్ని రాసిన పత్రిక (క్రైస్తవనాడు కాదు) లాయర్ నోటీసు అందుకుందని తెలిసింది. పాస్టర్ మదుసూదన్ ఇచ్చిన లాయర్ నోటీసుతో సదరు పత్రిక దిగివచ్చిందని తెలిసింది. క్రైస్తవనాడు క్రీస్తునామమునకు అపకీర్తి తెచ్చేట్లు ఎవరూ ప్రవర్తించినా ఒప్పదు. అందువల్లే అప్పట్లో కొంత వివరణ ఆయా విషయాలపై ఇచ్చాం. తరుపరి వివరణలు ఆయా వ్యక్తుల ప్రవర్తనలు దైవికంగా ఉండుట, ఉండకపోవుటను బట్టి ఇస్తాం. సహోదరుల్లో ఐక్యత కల్గి సామరస్యంగా ప్రభుసేవను జరిగించాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. ఆ కోరికను నెరవేర్చుకొనేట్లు మాత్రమే 'క్రైస్తవనాడు' వివరణలుంటాయి. అందువల్ల అటువంటి వివరణల్లో తరుపరి అంశాలు ఇచ్చేందుకు ఒక్కోసారి ఎక్కువ సమయం తీసుకోవచ్చు. లేదా ఇవ్వకపోనూ వచ్చు. అదంతా పాఠకులైన మీ స్పందనను బట్టే ఉంటుంది. పాఠకులది గమనించి సహకరించాలని ఎప్పటిలాగే కోరుతున్నాం.

బైబిలుపై సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే కార్యాలయానికి ఓ ఉత్తరం వ్రాయండి. వాటికి జవాబులు క్రైస్తవనాడులో ఇస్తాం. తద్వారా ఆయా జవాబులు మీరు ఎరుగుటయే గాక మరనేకులు ఎరిగేందుకు మీరో కారణం కాగలరు.

**మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా**

**క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.**

తూర్పుగోదావరి కాకినాడలో..

# పాస్టర్స్ ఫెలోషిప్



స్థానిక చర్చ్ ఆఫ్ గాడ్ అధినేత బిషప్ జ్యోతికుమార్‌రెడ్డి సహకారంతో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పాస్టర్ల సహవాసం జరిగింది. సహవాసానికి సంబంధించిన సదుపాయాలు బిషప్ జ్యోతి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నడిపింప బడుతున్న చర్చ్ ఆఫ్ గాడ్‌లో ఆయనే ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ కూటమిలో ఆయన పాల్గొనలేక పోయారు. ఆయనకు అత్యవసర పని ఉండుటవల్ల రాలేకపోయారని పాల్గొన్న కాపర్లు చెప్పారు. ఆనందభారతిలో సువార్త సభకు విచ్చేసిన బోధకులే ఈ ఫెలోషిప్‌లో ప్రసంగిస్తారని చెప్పారు. ప్రసంగసమయానికి లేనందున ఆ వివరణలను అందించలేకపోతున్నాం.

విశాఖలో

# ఆధ్యాత్మిక సువార్త సభలు



ఆరిలోవ,విశాఖపట్నం : రెవ.ఎస్. ఆర్. ప్రసాద్ రెడ్డి ముఖ్య ప్రసంగీకులుగా ఆరిలోవలో ఆధ్యాత్మిక సువార్త సభలు మూడు దినాలు జరిగాయి. ఈ సభలను స్థానిక కాపరి నాయుడు ఏర్పాటు చేసారు. వీరంతా అపొ.అద్దంకి రంజిత్ ఓఫీర్‌ను ఒకప్పుడు అనుసరించినవారేనని తెలుస్తోంది. పరిసర ప్రాంత విశ్వాసులు పాల్గొన్నారు. క్రైస్తవజీవితంలో శ్రమలకున్న ప్రాధాన్యతను ప్రసాద్‌రెడ్డి వివరించారు. ఈయన తొలి సంవత్సరంనుంచి క్రైస్తవనాడు పేపరుకు పాఠకులే.

**<u>లోకోక్తి</u> : ప్రతి ఒక్కరిని నమ్మడం ఎంత పొరపాటో ఏ ఒక్కరినీ నమ్మకపోవడమూ అంతే పొరపాటు**




బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

(6వ పేజీ తరువాయి)

ఎందుకంటే వాక్యాసక్తి కలిగున్న వారందరూ దేవునియందు 'భయభక్తులు' కలిగుంటారు. వాక్యాలను తమ బ్రతుకుల్లో ఆచరణలో చూపేందుకు నిరంతరం కృషిచేస్తారు. అట్టివారు విధవరాండ్రను పెళ్లిచేసుకున్నా

ఆమెను, అప్పటికే ఆమెకు పిల్లలుంటే వారినీ ప్రభువును బట్టి ప్రేమిస్తారు. అది దేవునిలో ఆమెకు ధన్యత. ఒకవేళ బిడ్డలతో ఉన్నా, లేకున్నా పెండ్లి చేసుకోకుండా ఉంటే మరి ధన్యురాలన్నదే దేవుని మాట. విధవరాండ్రు మరలా పెండ్లాడితే ధన్యురాలే... చేసుకోకుంటే 'మరి' ధన్యురాలని వ్రాయబడిందని గమనించండి.

★ **క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, 'పురుషుడని స్త్రీ అని' లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు.** యేసుక్రీస్తును నమ్మి రక్షణానందాన్ని పొందుతున్న ప్రతివారు దేవుని బట్టి అందర్నీ ప్రేమిస్తారు. అది ప్రభువు నేర్పినది. సర్వలోకులు దేవుని పిల్లలే. దేవునికెట్టి పక్షపాతము లేదన్నది బైబిలు సాక్ష్యం. కాబట్టి దేవుడు పురుష పక్షపాతి కారు. యేసు ఎవరిని కించపరచరు. ఆయన స్త్రీ పురుషులను సమానంగానే ప్రేమించారు. దైవత్వాన్ని తన శరీరంలో సంపూర్ణంగా నెరవేర్చి చూపారు. అదే మాకు మాదిరి. మరింత తెలుసుకోవాలంటే తప్పనిసరిగా కార్యాలయానికి వ్రాయండి. 'వివేకియైనవాడు తన విద్యను దాచిపెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి ★ గుర్తున్న బైబిలు వాక్యాలకు రిఫరెన్సులు ఇవ్వలేదు.

**సత్యమందు ఆసక్తి గలవారికో విన్నపం!**

**దుర్బోధకులు, సేవంటూ దోచుకుంటున్న వారెందరో!**

**అట్టివారు టి.వి.బోధకుల్లో, 'బైబిల్ కాలేజీలు/యూనివర్సిటీ' లంటూ బయల్దేరుతున్న వారిలోనే గాక "లోకంలో"నూ ఉన్నారు. ఇకపై అట్టి వారందర్నీ వరుసగా బయల్పరుస్తుంది 'క్రైస్తవనాడు'. వారిని గద్దించి బుద్ధి చెప్పి క్రమమైన మార్గంలో నడపాల్సింది సత్యమంటే ఆసక్తి గలవారే! ఇదో బృహత్తర కార్యక్రమం. మీవంతు సహకారం మరింతగా కోరుతున్నాం.**

**రండి.. సత్యమేంటో ఎరగండి!**


**సత్యానికి భిన్నమైన వారిని ఖండించండి. వారు 'లోకంలో' ఎంతటి వారుగా పరిగణింపబడుతున్నా... బైబిల్ కంటే గొప్పవారేం కాదు. అనగా లేఖనాలు బయల్పరచే మనందరి తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడు మరియు మన రక్షకుడైన యేసుక్రీస్తు కంటే గొప్పోళ్లు కాదని అర్థం. అట్టి అక్రమార్కుల్లో ఎవర్నీ 'క్రైస్తవనాడు' ఉపేక్షించదు. అందెట్టి పక్షపాతమూ లేదు - *ఎడిటర్***

## పశ్చిమ గోదావరి పాలకొల్లులో.. ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్ (ఎస్.ఎం.నాయుడు, హైద్రాబాద్) తో బ్రదర్ క్రైస్తవనాడు కనకరాజు భేటీ

*26 ఏప్రిల్, పశ్చిమ గోదావరి జిల్లా :* ఏప్రిల్ క్రైస్తవనాడు పేపర్లో ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్ (ఎస్.ఎం. నాయుడు) గురించి 'దుర్బోధలు?' అన్న ముందస్తు ప్రకటనను బట్టి ఆయన స్పందించారు. అందువల్ల ఎడిటర్ ఆయనతో భేటీ అయ్యారు. బైబిలునందుగల అనేక అంశాలపై ప్రొ. ఎఫ్రాయిమ్ వ్రాసిన దాంట్లో అసంబద్ధంగా అన్పించిన వాటిపై ఆయన యొద్దనుంచి వివరణ అడిగారు. ఆయనిచ్చిన వివరణలో బైబిలుకు అనుకూలంగా ఉన్న వాటిని పాఠకులకు ఈ సంచికనుంచే అందిస్తున్నాం. ముందుగా ఆయన ' నిత్యజీవ్ ఆణిముత్యాలు' పేరిట వ్రాసిన వాటిలో కొన్ని ఇస్తున్నాం.

బైబిలుకు వ్యతిరేకంగా ఎవరూ వ్రాసినా 'క్రైస్తవనాడు' ఉపేక్షించదు. తగువివరణలతో ఖండిస్తూ సత్యమేంటో పాఠకులకు తెలిపేందుకు క్రైస్తవనాడు ఎన్నడూ వెరువదు. దుర్బోధకులు 'లోకంలో' ఎంతటివారైనా 'క్రైస్తవనాడు' ఖాతరు చెయ్యదు. 'సత్యము' ముందర ఎంతటివారైనా తీసికట్టే. 'లోకంలో' ఎవరెంత గొప్పోడైనా లేఖనాలకంటే ఎక్కువ వారు కాదన్నదే 'క్రైస్తవనాడు' నమ్మకం.. అదే మాకున్న బలం, మేం చెప్పే దాంట్లోనూ మీకేమైనా బైబిల్‌కు భిన్నంగా అన్పిస్తే లేఖనాలప్రకారం వివరిస్తూ కార్యాలయానికి వ్రాయండి. అందరూ సత్యమేంటో ఎరగాలన్నదే 'క్రైస్తవనాడు' తొలినుంచి పాటిస్తున్న నియమం.దానెన్నడూ క్రైస్తవనాడు అతిక్రమించదు. అందువల్లే దేవుడు మా కుటుంబాన్ని మంచి సాక్ష్యంగల కుటుంబంగా దీవిస్తూ దినదినాభివృద్ధి కలిగిస్తూ ఆశీర్వదిస్తున్నారని ఘంటాపథంగా చెప్పగలుగుతున్నాం... చెబుతూనే ఉంటాం. **'ఆస్తులున్నాయని చెప్పి గొప్పలు పోయే కంటే మా 'ఆత్మలు' దేవునికప్పగించేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నామని చెప్పుకొనేందుకు గర్విస్తాం'.** అందుకు మేం చేసేది 'దేవుని వాక్యాన్వేషణే'. అదే పాఠకులకు అనేక శీర్షికల పేరున అందిస్తున్నాము. చదవండి.. చదివించండి... అనేకులకు తెలిపి వారినీ బలపర్చండి. 'క్రైస్తవనాడు' పాఠకులందరూ అట్టి వారు కావలెననియే నేనెంతగానో కోరుతున్నాను. అందుకోసం మీ కుటుంబ ప్రార్థనా సహకారాలందిస్తే చాలు! -బ్రదర్ వై. కనకరాజు

## నిత్యజీవ్ ఆణిముత్యాలు



ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్

✿ సామాన్య సహోదరులను సరిగ్గా గౌరవించకుండా నిర్లక్ష్యము చేయువారి ప్రార్థన పరముచేరునా?

✿ దురదృష్టము కోరల్లో చిక్కుకున్నప్పుడే మనతోటి సహోదరులు, బంధుమిత్రుల నిజస్వరూపము బయటపడుతుంది.

✿ అక్రమము, అన్యాయము, అవిధేయత, అవిశ్వాసము, అనర్థములకు మూలము. అట్టివి అంత్య ఘడియలలో (వృద్ధాప్యములో) అశాంతికి, అనారోగ్యములకు, అనర్థములకు, అగ్ని గుండమునకు నడిపించును.

✿ ఏదైనా కలిస్తేనే నీటికి రంగు వస్తుంది. ఏదైనా చేరితేనే వాయువునకు వాసన వస్తుంది. పరిశుద్ధాత్మ పొందితేనే సువార్తికునికి శక్తి వస్తుంది.

✿ క్రోధమును దయాగుణముతోను, చెడుని మంచితోను మాత్రమే జయించగలము. అంతేగాని కీడునకు ప్రతికీడు, దూషణకు ప్రతిదూషణ చేసినచో దొందూ దొందే. వారైతే యవ్వనులు తొట్రుపాటు పడుట సహజమే. పెద్దవాడినైన నేను పెద్దమనస్సుతో వారిని ఆశీర్వదించాలి గదా!

✿ యదార్థహృదయునికి, నిర్మల మనస్సాక్షి గలవానికి, పరిశుద్ధాత్మ పూర్ణునికి జ్ఞానము పెరుగును. జ్ఞానము మంచితనము, వినయవిధేయతలను, ప్రేమానురాగములను కనును. అప్పుడు శాంతిసమాధానములు, సుఖసంతోషములు, పరిశుద్ధాత్మ వలన ఆనందము వాటికి అవే పుట్టుకువచ్చును.

(ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్ రచించిన పుస్తకాల సౌజన్యంతో...)

# యవ్వనస్థులకో మేల్కొలుపు!

ప్రస్తుత దినాల్లో సేవ చేస్తున్న కొందరియొద్ద యవ్వనస్థులైన యువతీయువకులను చూస్తుంటాం. వారిలో విద్యార్థులూ ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో కన్పడే ఈ యవ్వనస్థులను నడిపించే వారు వీరి మీదే ఆధారపడి పబ్బం గడుపుకుంటుంటారు. యవ్వనస్థులను అమాయకుల్ని చేసి దేవుని సేవ, పరిశుద్ధాత్మ లేక యుఉపేసన మొదలగు పేర్లతో వాడుకుంటుంటారు. వీరు చదువుకున్న వారైనా బైబిల్లో పట్టులేక ఆయా నాయకుల పంచన నిర్వీర్యంగా బ్రతికేస్తుంటారు. వీరిని చూపి వారేమో తమ ప్రాభవాన్ని పెంచుకుంటారు. వీరికో 'యూనిఫాం' ధరింపజేసి మరీ బుట్టలో పెట్టేసుకుంటారు. వీరేదో కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగుల్లా తెగఫీలయిపోతూ ఆ నాయకుల అడుగులకు మడుగులొత్తుతుంటారు. దేవుడు తమనెందుకు చదివించారు, తమనెందుకు ఏర్పరచుకున్నారు అన్న ఇంగితజ్ఞానం కూడా ఆయా సంస్థనాయకుల దగ్గరున్న యవ్వనస్థులకు లేకపోవుట కడు శోచనీయం. ఎవరైనా చెప్పినా అనేకులకు పట్టదు. ఓ రకంగా చూస్తే ఈ యవ్వనస్థులు ఆయా నాయకుల దగ్గర జీతభత్యాలు లేని ఉచిత పనివాళ్ళు, పనివీళ్ళది సంపాదన, సోకులు ఆ నాయకులవి. ఇలా సాగుతున్నాయి రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లోగల కొన్ని సంస్థలు. వీరి హంగూ ఆర్భాటం చూచి అనేకులు మోసపోతున్నారు. అందువల్ల ఆయా నాయకులు మూడు ఆరాధనలు, నాల్గు ఆరాధనలు ఇలా అవసరం లేకున్నా ఆరాధనలు పెంచేస్తుంటారు. ప్రతివారం లక్షలాది రూపాయలు పోగేసుకుంటుంటారు. యవ్వనస్థులచే మాత్రం భట్రాజుపొగడ్తలు పొగిడించుకుంటూ ఏదో ఇచ్చాం అన్న చందాన తృణమో పణమో చెల్లిస్తుంటారు. అదీ కూడా వారు వీడి వెళ్ళకుండా ఉండేందుకు మాత్రమే. నాయకులు మాత్రం వీరందరిని లోకానికి ఘనంగా చూపి తమపబ్బం గడుపుతూ దర్పం వెలగబెడతారు. ఇదంతా మనలో చాలా మందికి తెలిసిందే. వారి అభిప్రాయాలే ఈ ఆర్టికల్.

### యవ్వనస్తులారా మీకో ప్రశ్న!

మీరు ఇప్పుడు సేవ చేస్తున్న సేవకుల దగ్గర మీరు చేరి ఎన్నాళ్లైంది? ఆ సేవకులు 'లోకంలో' ఎంత ఎదిగారు. మీ బ్రతుకులు దేవునిలోను లోకంలోను ఎంత ఎదిగాయి? ఇప్పుడు మీ వయస్సెంత? మీరు ఇలానే ఆయా వ్యక్తుల దగ్గర సేవంటూ మరికొన్ని సంవత్సరాలు గడిపేస్తే అప్పుడు మీ వయస్సెంత అవుతుంది? ఓ సారి ఆలోచించండి! ఆ సమయంలో ఆ సేవకుడు లేక సేవకురాలు చనిపోతే? ఆ చోటికి ఇప్పుడున్నంత మంది విశ్వాసులు వస్తారా? ఆరాధనలో పాల్గొంటారా? ఇప్పుడున్నంత ఆదాయం రాబోవు రోజుల్లో మిమ్మల్ని నడిపే నాయకులకు లేకుంటే మీ పరిస్థితేంటి? అప్పటి మీ వయస్సును బట్టి ఈ సమాజంలో మీరెలా జీవిస్తారు? మీ పిల్లల భవిష్యత్తు ఎలా తయారవుతుంది? ఇవన్నీ ఎప్పుడైనా ఆలోచించారా? ప్రభువు



ఇలాంటి సేవనా చేయమన్నారు? దేవుడలా ఎన్నడూ చెప్పరని గ్రహించండి. మీరు సమాజంలో మీ చదువులకు తగ్గ ఉద్యోగాలు చేయాలి. మీరు పనిచేసే సంస్థల్లోకి సువార్తికులకు అనుమతి ఉండకపోవచ్చు. అక్కడ మీరు సువార్త చేయాలి. అది దేవుని ఉద్దేశ్యం. ఆ ఉద్దేశ్యాన్ని నెరవేర్చండి. మిమ్మల్ని చదివించిన తల్లిదండ్రుల్ని, అందుకు కారకులైన దేవున్ని గౌరవించండి. మీరు లోకంలో కష్టించి సంపాదించండి. సువార్తకు సహకరించి సవార్త విస్తరణకు మీవంతు సహకారమందించండి. అంతేగాని సేవకుల వెంట ఉంటూ మీ భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకండి. ఇది ఎందరో యవ్వనస్థులైన తల్లిదండ్రుల మనోవేదన. ఇది చదువుతున్న మీరు మీ తల్లిదండ్రులూ మీ మీద అట్టి ఆశలే పెట్టుకున్నారేమో గమనించండి. మీరు దేవుని చేతిలో బాణమవ్వాలేగాని సేవంటూ ఆస్తులు పోగేసుకుంటున్న వారిదగ్గర కుర్చీలు ఎత్తాలి,మోయాలి, సర్దాలి అనుకోకు. వాటికి వేరే వాళ్లను కూలికి పెట్టుకుంటే వారికి ఉపాధి చూపినట్లుంటుంది. ఆ సమయంలోనే వారికి సువార్త వినిపించినట్టు ఉంటుంది. దేవుడు ఎవరిని ఏ స్థితిలో నియమించెనో వారాస్థితిలోనే ఉండాలి. దేవుడు నిన్నో సేవకునిలా చూడాలనుకుంటే తప్పక నీ యెడల తన చిత్తాన్ని నెరవేర్చుకుంటారు. నీవు ఓ కూలివానిలా సేవకుడని లోకంలో గొప్పలుపోతున్న వారిదగ్గర బ్రతకాల్సిన అవసరం లేదు. మరలా చెబుతున్నా యవ్వనస్థులారా! మీ చదువుకు తగ్గ అవకాశాలకై ప్రయత్నించండి. సఫలం చేసే దేవున్నే మనం కలిగున్నాం. సమాజంలో మీరు పనిచేసే ప్రాంతాల్లో సువార్త ప్రకటించేందుకు మీరే ఓ సాధనమవ్వాలన్నది దేవుని కోరిక. అట్టి అవకాశం అందరికి ఉండదు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల్లోకి అందరిని అనుమతించరు. మీకో ఉద్యోగాన్ని కల్పించి సువార్త ప్రకటించే 'భాగ్యాన్ని' ఇచ్చిన, ఇస్తున్న దేవుని ప్రణాళికలో ఇది చదివిన తర్వాతైనా భాగస్థులవండి. మరింతగా ఆశీర్వదించబడండి. మరెందరికో ఆశీర్వాదంగా ఉండండి. దేవునికి మహిమ తీసుకురండి. తద్వారా మీ తల్లిదండ్రులను, కుటుంబాన్నది ఎరగండి. ఆయన అభీష్టాన్ని మీ జీవితాల్లోనూ నెరవేర్చుకుంటూ సార్థకనామధేయులవండి. మీమీదున్న మక్కువతో.... క్రీస్తునందు మీ బ్రదర్ వైకెయార్

విశాఖపట్నం

# అనేకులు ఏడ్చారు..! రెవ.డా. స్టీఫెన్ పాల్ నడిచారు!









అవును, గుడ్‌ఫ్రైడే అంటేనే ప్రపంచ వ్యాప్తంగానున్న అత్యధిక క్రైస్తవులకు ఏడుపు దినమే. క్రీస్తు శిలువపై చేసిన కార్యాలను గుర్తుచేసుకుంటూ ఏడుస్తారన్నది మనం వింటున్నదే. కానీ అందుకు భిన్నంగా రెవ.డా.పి.జె. స్టీఫెన్ పాల్ విశాఖలో ముఖ్య రహదారుల్లో నడుస్తూ, వాహనాలతో ర్యాలీగా క్రీస్తును ప్రకటించారు. వేలాదిమందిని ఈ ర్యాలీలో పాల్గొనచేసి యేసు చేసిన కార్యాలను వివరించారు. విశాఖలో ఇలా ఇంతకు ముందెన్నడూ జరగలేదన్నదే అనేక మంది విశ్వాసుల అభిప్రాయం. ఈ ర్యాలి జివియమ్‌సి నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా తాము ప్రతి ఆదివారం ఆరాధన జరిగిస్తున్న సుబ్బలక్ష్మీ కళ్యాణ మండపం వరకు సాగింది. ఈ ర్యాలీని గుడ్‌ఫ్రైడే రోజున చూచిన విశాఖ వాసులు యేసుక్రీస్తును గుర్తుచేసుకున్నారని గమనించవచ్చున్న అభిప్రాయాలు విశ్వాసుల్లో వ్యక్తమయ్యాయి. ర్యాలీని ఆయా జంక్షన్లలో ఎందరో ఆసక్తిగా తిలకించారు. మనుష్యుల కోసం యేసు చేసిన కార్యాలను రెవ.డా.పి.జె. స్టీఫెన్‌పాల్ దారిపొడుగునా అలుపెరుగక వివరిస్తూ సాగారు. విశాఖ వాసులకు ఇదో నూతన అనుభవం.. అదీ గుడ్‌ఫ్రైడే రోజున!

గుడ్‌ఫ్రైడే అనంతరం ఈస్టర్ నాడు రెవ.డా. పి.జె. స్టీఫెన్ పాల్ స్థానిక గురజాడ కళాక్షేత్రంలో సభ జరిపారు. దేవుని గురించి అనేక సంగతులను వివరించారు. అంతకుముందే దురాత్మల బారిన పడిన వారిని, దయ్యాలచే పీడింపబడినవారిని స్వస్థపరచుటకు ప్రార్థన చేసారు. అట్టివారు వేదికపైకొచ్చి తమకు జరిగిన వాటి విషయమై సాక్ష్యాలను వినిపించారు. ఈ స్వస్థతలను గూర్చి చాలామంది చాలా రకాలుగా చర్చించుకున్నారు. అందులో కొందరు వాక్యాసక్తిపరులూ ఉన్నారు. ఈ విషయంలో లేఖనాల ప్రకారం ఒక వివరణ ఇస్తే బాగుంటుందని వారు క్రైస్తవనాడును కోరారు. తప్పని సరిగా వారి కోరికను క్రైస్తవనాడు తీరుస్తుందని పత్రికాముఖంగా తెలియజేస్తున్నాం.






సువార్తికుల సహవాస కూడిక

## బ్రదర్ ఎమ్. సామ్యూల్ రాజు బోధకునిగా విశాఖ గాజువాకలో జ్ఞాపకార్థ కూటమి

స్థానిక పెద గంట్యాడలో ప్రాంతంలో బ్రదర్ కృపారావు సువార్తికుల సహవాస కూడిక ఏర్పాటు చేసారు. ఈ కూడికను బ్రదర్ పి. లక్ష్మణరావు జ్ఞాపకార్థంగా ఆయన మనుమడు బ్రదర్ కృపారావు ఏర్పాటు చేసారు. బ్రదర్ డేవిడ్ మాణిక్యం వాక్యాన్ని పంచుకున్నారు. బ్రదర్ లక్ష్మణరావుతో తనకున్న అనుబంధాన్ని బ్రదర్ సురేష్ కుమార్ కాపర్లకు గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో వాక్యాన్ని మరింత లోతుగా ఉదయ సాయంకాల సమయాల్లో బిక్కవోలు స్కినర్స్ గార్డెన్ సంస్థ మరియు విశాఖ వ్యాలీ బైబిల్ కాలేజీ డైరెక్టర్ బ్రదర్ సామ్యూల్ రాజు వివరించారు. ఆయన కుమారులు బ్రదర్ జాన్‌డీన్ వేదికనలంకరించినవారిలో ఉన్నారు.

An Upgraded Episcopal Diocese and Public Religious Charitable Trust (I.T. Act 1882-Regd. No. 529/06) Registered Under Section 12 AA (1) (b) (i) of the Income Tax Act, 1961. Scheduled under part 1 Section 5 (1) part IV Sections 32, 33, 34, 37, and Part VI section 64 of the Indian Christian Marriage Act 1872. (15/1872) Constituted under the Christian clergy Rites and traditions.

BY LOVE SERVE ONE ANOTHER · INA DIOCESE · INDIA

**INDIAN NATIONAL APOSTOLIC DIOCESE-INA-DIOCESE**

# 7. Church Street, Ashok Nagar, Gudiyatham - 632 602.
Vellore District. TN. India.

INA డయాసిస్ వారి ద్వారా నిజముగా దైవసేవలో సంఘము ఉన్న దైవజనులకు భారతదేశ చట్ట ప్రకారం మీరే వివాహములు చేయుటకు EPISCOPAL అధికారము కల్పించబడును. మరియు Theological B.D. ట్రైనింగ్ చేయుటకు ప్రవేశము కల్పించబడును.

INAD ద్వారా వివాహ లైసెన్స్ కావలసినవారు :

1. 5 పాస్‌పోర్టు సైజు, 5 స్టాంప్ సైజు ఫొటోలు జతపరచవలెను.
2. ఐడెంటిటి కార్డు (రేషన్, డ్రైవింగ్, ఓటరు) ఏదో ఒకటి జతపరచవలెను.

వివరములకు, అప్లికేషన్ కొరకు అడ్రస్ :
**రెవ. డా॥ జె. ప్రభుదాస్,** INAD Oversear, అమరావతి ప్లాట్స్, చెంచుపేట, తెనాలి - 522 202. గుంటూరు జిల్లా. సెల్ : 9000393710

RNI APTEL /2006/ 17980

★ నీ దాసుడనైన నా కుటుంబము నిత్యము నీ సన్నిధిని ఉండునట్లుగా దానిని ఆశీర్వదించుము



# Skinner's Garden

ORPHANS & WIDOWS HOME

BIBLE SCHOOL (FOR MEN & WOMEN)

Church of Christ, Bikkavolu - 533343 E.G.Dt., A.P., India

# Visakha Valley Bible College

Offering BBS & M.A. Courses in the Bible

Church of Christ, Samatha Nagar, MIG - 62, Opp. Park, Pedagantyada, Gajuwaka, Visakhapatnam - 44

DIRECTOR'S FAMILY IN 'HIS' SERVICE



**M. John Dean** **M. Vijaya Kumar** **G. Vamsi Bhushanam**



Mr. M.Samuel Raju, Director

He works with poor, widows, lepers and other needy souls, as well as working with local Christians to establish and advance congregations of the Church of Christ. His wife .Salome.is a Christian even before they were married, she taught him the truth so that he obey. After becoming a Christian had gone to preacher training School. He has been the minister since 1979 at **Bikkavolu Church of Christ**, and served as the director for **Bikkavolu Bible School**, Children Home until 1999. He has a faithful family all of them are actively involved in the Lord's work, he has obtained honor and high respect in the society through his unselfish social and religious service**.** In 1990 Lord' s congregation was established at Skinner's Garden, from then onwards Lord's ministry began expanding. In 1995, Winfield Skinner Memorial Children Home was dedicated to care for needy and orphan children. Initially there were only 15 children, but now there are 97 children aging from 4 - 18. Skinner's Garden also a place for Widows Home, taking care of in house widows and several widows time to time providing with supplies and clothing. Philip's Literacy Welfare Center has it's organizing office at Skinner's Garden. This organization is Committed to help the villagers in rural areas to read and write. Other charitable and social welfare activities performed during the times natural calamities like Flood, Typhoon, Earth Quake, Tsunami etc. He is the director of the social services and other rehabilitation programs sponsored by the **Bikkavolu Charitable Society**. He had a strong desire to start at Bible School at Skinner's Garden to train young men/women as preachers. Winfield Skinner and other devoted men of God had similar vision which resulted the beginning Six Weeks Bible Training Program. By the grace of God, in 1996, Samuel started this school at skinner's garden, Singampalli. After 4 years this program, the school has grown to have one-year training program. In October 2003, school has acquired a new name and program to train 15 male graduates for every 2 years. In 2005 **Skinner's Garden Bible School** has started a program for women as well. This is a one-year course with vocational training in tailoring, knitting and type writing, Computer education, Candle making. That will help them to become self-supported. With the same idea **Back to the Bible Publications** is another addition to the Lord's work, we produce thousands of gospel tracts and hymn books through this unit. Preaching students get the printing training at this publication unit, this is they get in addition to computer education.

**Bible School** in Visakhapatnam: Brother M. Samuel Raju is a dedicated evangelist, who strive for the purpose of HIS calling. He was raised in a godly family, under the influence of a denominational group (Baptist). After conversion Samuel was living faithful Christian life with his family. He has been one of the eloquent translator to several missionaries . While visiting several places, he was moved by the desperate need of GOSPEL in the state of Andhra Pradesh. Moreover he realized of opening a Bible School for the training of preachers which is of utmost importance in the evangelization of India. Which generated a zeal in him to train the men to be preachers. It was fulfilled while working with **Mobile Preacher Training Institute (MPTS)**. Later the same desire lead him to start **Bikkavolu Bible School (BBS)**, which produced over 275 preachers in the realm of his. 10 years directorship His determination to spread the gospel motivated him start gospel out reach programs like Gospel Evangelism Campaigns, Preachers Fellowship Meetings. He got up with **World Video Bible School**, Maxwell, TX (WVBS), became the only Telugu preacher to produce number of Bible based lessons. Now the DVDs are all around the state of Andhra Pradesh. While he works for the **Skinner's Garden Bible School,** It is one of his great desires to start a Bible School in Visakhapatnam., it is a big industrial place, which is at a close distance to Vizayanagaram, Srikakulum districts and the state of Orissa as well. According to the census they are about 30 million (approx) people are living in these Districts and over 3 million people living in the city of .**Visakhapatnam**. Here Denominational are prevailing In this place there never exists a Church of Christ Bible school in the history of 40 yrs of Christianity, which compelled brother Samuel to start the **Visakha Valley Bible School** with 1 year Basic Bible Study program. Later this school has been introduced to Bear Valley Bible Institute of Denver, From April 2009 this Visakha Valley Bible college has become the first **BVBID extension** School in India, may our Lord be glorified and honored. Now the first batch of 16 students has received **BA Degree from BVBID, USA**. Our school is also the first one in India which is being operated by the Churches of Christ to offer MA course in the Bible. Professors from BVBID would teach the classes in English. Our vision is to see the school as the HUB school producing next generation leaders who would operate schools in their native language in various states of India.

క్రీ.శ. 1979 నుంచి మొదలైన 'కుటుంబ పరిచర్య' అంచెలంచెలుగా ఎదిగి ఫలిస్తూ క్రీస్తు బోధనలను నేర్పే విద్యాలయంగా పరిణమించడం ఎందరికో ఆదర్శప్రాయం.. ఆచరణీయం. అందుకు 'స్కిన్నర్స్ గార్డెన్' సంస్థ వ్యవస్థాపకులైన బ్రదర్ ముప్పిడి శామ్యూల్ రాజు కుటుంబమూ ఉండుట దైవ నిర్ణయమనే నమ్మాలి. తమ సంస్థ ద్వారా అనాధలకు, విధవరాండ్రకు సహాయమందిస్తూ ఆదరిస్తున్న విధానం బిక్కవోలు పరిసరప్రాంతీయులకు ఆశ్చర్యం. అక్కడ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో సేవకులకు తర్ఫీదునిస్తూ వాక్యాన్ని సుసంపన్నంగా వారిద్వారా వెదజల్లుటకు ఆనాడే పూనుకొన్న బ్రదర్ ముప్పిడి శామ్యూల్ రాజు అభినందనీయులు. కుటుంబమంతా దేవుని సేవలో ఉన్నారని వినుటకంటే మించిన ఆశీర్వాదం ఉంటుందా? ఈ ప్రశ్న ప్రతి సేవకుని కదిలించాలి. క్రీస్తును అంగీకరించిన కుటుంబస్థులు లోకంలో ఏం చేసినా... చేస్తున్నా అదంతా దేవునికి మహిమ తేవాలి. అట్టి విధంగా దేవుని సేవ చేయుకుటుంబాలు ఎప్పుడూ దేవునికి అవసరమే. దేవుని అవసరాలను తమ జీతితాల్లోనూ నెరవేరుస్తూ సాటి వారియెడల ప్రేమాదరణలు కన్నరచే బ్రదర్ ముప్పిడి శామ్యూల్ రాజు, వారి పెద్ద కుమారుడు బ్రదర్ జాన్ డీన్, చిన్న కుమారుడు విజయకుమార్, అల్లుడైన జి. వంశీభూషణం మరియు కుటుంబస్థులు ఎంతైనా అభినందించదగినవారే. దేవుని సేవలో 'కుటుంబాల' సంఖ్య మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ... - బ్రదర్ 'క్రైస్తవనాడు' కనకరాజు.



మా కుటుంబము పుట్టుకతో క్రైస్తవులము కాకపోయినను, క్రీస్తును తెలుసుకొని తక్కువ కాలమైనను అధికంగా దేవుని నామాన్ని ఘనపరచే భాగ్యం 'క్రైస్తవనాడు' పేపరు ద్వారా కల్గించినందుకు మా 'దేవునికి స్తోత్రము'. నేటికీ మేము దేవున్ని ఘనంగా మహిమపర్చుటకు ముఖ్య కారణం.. మా తల్లిదండ్రులు. దేవుని వాక్యం ద్వారా దేవునిని ఎరుగుతూ తద్వారా జీవితంలో ఎదుగుటెలాగో దివారాత్రులు మాకు నేర్పుటలో మా తండ్రి ప్రేమ, వారి జీవితాలలో ఎదురైన అనుభవాలను జ్ఞాపకంచేసి జాగ్రత్తగా నడుచుకోనుడి అని చెప్పే అమ్మను మాకు దయచేసినందుకు దేవునికి మనఃస్ఫూర్తిగా స్తోత్రములు చెల్లించుకొంటూ... పిల్లలముగా వారికి సంతోష హృదయాలతో వివాహ దినోత్సవ శుభాకాంక్షలు చెబుతున్నాం. రాబోవు దినాల్లో కుటుంబపరంగా దేవుని సేవ మరింత విస్తారంగా జరిపేట్లు మా కొరకు ప్రార్థించమని మీ అందరిని కోరుతున్నాం.



కుమారుడు స్వర్ణరాజ్‌పాల్‌తో
ఎ. ప్రేమ్ కుమార్ శివలక్ష్మి దంపతులు



వై. ఎల్. రవిరాజు
పెద్ద కుమారుడు



వై. ధనరాజు
చిన్న కుమారుడు

★ నీ ఆశీర్వాదమునొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదింపబడును గాక

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20